


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 22-03-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 154 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## పెగాసెస్‌పై ఏపీ అసెంబ్లీ కీలక నిర్ణయం

అమరావతి: ఏపీ అసెంబ్లీ కీలక నిర్ణయం తీసుకుంది. పెగాసెస్‌పై హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పెగాసెస్‌పై హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఏపీలో పెగాసస్ స్పై వేర్ కలకలం రేపుతోంది. టీడీపీ హయాంలో పెగాసెస్ స్పైవేర్ కొనుగోలు చేశారన్న పశ్చిమ్‌బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కామెంట్లతో ఏపీ రాజకీయాల్లో చర్చ మొదలైంది. పెగాసెస్ స్పైవేర్ ఏపీ ప్రభుత్వం కొనుగోలు చేయలేదని గతంలో మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ స్పష్టం చేశారు. పెగాసెస్ సాఫ్ట్ వేరును ఏపీ ప్రభుత్వం కొనుగోలు చేసిందా అంటూ ఓ ఆర్టీఐ దరఖాస్తుదారు అడిగిన ప్రశ్నకు మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ రిప్లై ఇచ్చారు. తమ హయాంలో పెగాసెస్ స్పైవేర్ కొనుగోలు చేయలేదని ఇప్పటికే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.



**టీడీపీ ఎమ్మెల్యేల తీరుపై స్పీకర్ సీరియస్**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో టీడీపీ సభ్యుల తీరు మారడం లేదు. సోమవారం కూడా గందరగోళం సృష్టించారు. సభలో పోడియాన్ని పుస్తకాలతో



కొట్టి స్పీకర్‌ను అగౌరపర్చారు. టీడీపీ ఎమ్మెల్యేలు అమర్యాదగా వ్యవహరించడంపై స్పీకర్ తమ్మినేని సీతారాం ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఇది బజారు కాదు.. శాసనసభ. మీరు వీధి రౌడీలు కారు.. ఇలా ప్రవర్తించడం సరికాదు” అని స్పీకర్ హితవు పలికారు. సభకు, స్పీకర్ స్థానానికి గౌరవం ఇవ్వడం నేర్చుకోవాలన్నారు. బల్లలు చరిచి.. పేపర్లు చించడమే ప్రతిపక్షం పనా?. సభలో సభ్యులు హుందాగా వ్యవహరించాలన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలని స్పీకర్ సూచించారు.

**అసెంబ్లీ నుంచి టీడీపీ సభ్యుల సస్పెన్షన్**

టీడీపీ సభ్యులు గందరగోళం సృష్టించి.. సభకు ఆటంకం కలిగించడంతో ఒక రోజు పాటు వారిని సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. విలువైన సభా సమయాన్ని వృథా కానీయొద్దని, సభా మర్యాదను కాపాడాలని స్పీకర్ ఎన్నిసార్లు చెప్పినా వారు వినలేదు.



డా. గరికిపాటి నరసింహారావు రాష్ట్రపతి భవన్ లో భారత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతులు మీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.

## బలవంతపు వసూళ్లు మా ప్రభుత్వ విధానం కాదు



అమరావతి: ఆస్తి పన్ను వసూలు కోసం ఓ మున్సిపల్ కార్పొరేషన్ బ్యానర్ ఏర్పాటు చేసిందని.. అందులో తప్పేముందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమర్థించుకున్నారు. కఠినంగా వ్యవహరిస్తే అది తప్పవుతుందని పేర్కొన్నారు. పన్నులు కట్టకపోతే స్థానిక సంస్థలు ఎలా బలోపేతం అవుతాయని ప్రశ్నించారు. పన్నులు కట్టకపోతే ఆస్తులు జప్తు చేయడం అనేది ఎప్పటినుంచో ఉందని.. ఇవాళ కొత్తగా రాలేదని పేర్కొన్నారు. బలవంతపు వసూళ్లు తమ ప్రభుత్వ విధానం కాదని

తరువాయి 2లో..

## 7.04 లక్షల శ్రీవారి దర్శన టికెట్లు ఖాళీ



తిరుమల: తిరుమల వేంకటేశ్వర స్వామి దర్శనానికి సంబంధించి ఏప్రిల్ నెల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను టీటీడీ సోమవారం ఆన్‌లైన్ ద్వారా విడుదల చేసింది. మొత్తం 8.10 లక్షల టికెట్లను విడుదల చేయగా, తొలిరోజు 7.04 లక్షల టికెట్లను భక్తులు బుక్ చేసుకున్నారు. కొవిడ్ ప్రభావం తగ్గిన నేపథ్యంలో సోమవారం నుంచి బుధవారం వరకు రోజుకు 30వేలు, గురువారం నుంచి ఆదివారం వరకు రోజుకు 25 వేల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను టీటీడీ సోమవారం ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. మొదటి 45 నిమిషాల్లోనే 50 శాతానికి పైగా టికెట్లను భక్తులు కావాల్సిన తేదీల్లో బుక్ చేసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం 5 గంటల సమయానికి 7.04 లక్షల టికెట్లు బుక్ అయ్యాయి. మే నెల కోటాను మంగళవారం, జూన్ నెల కోటాను బుధవారం విడుదల చేయనున్నారు. ఈ టికెట్లను ‘తిరుపతిబాలాజీ.ఏపీ.జీవోవీ.ఇన్’ లేదా ‘గోవింద’ యాప్‌ల ద్వారా భక్తులు బుక్ చేసుకోవచ్చు.

## సీఎం జగన్‌ను కలిసిన ఉక్రెయిన్ నుంచి తిరిగొచ్చిన విద్యార్థులు



తాడేపల్లి: ఉక్రెయిన్ నుంచి తిరిగొచ్చిన ఏపీ వైద్య విద్యార్థులు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సోమవారం అసెంబ్లీ చాంబర్‌లో కలిశారు. ఈ మేరకు సీఎం వైఎస్ జగన్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఉక్రెయిన్‌లో పడ్డ ఇబ్బందుల్ని సీఎం జగన్‌కు వివరించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. యుద్ధ పరిస్థితుల వల్ల ఉక్రెయిన్ నుంచి వచ్చిన రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరమున్నా.. వారికి వెంటనే సహాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నేపథ్యంలో ఇబ్బందులు

## ఏపీ విద్యా విధానం దేశానికే ఆదర్శం

- ఆరోగ్యశ్రీతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భరోసా
- రాష్ట్రంలో 4 అత్యాధునిక కేన్సర్ ఆసుపత్రులు
- జగనన్న పాలవెల్లువతో రైతులకు ఆర్థిక భరోసా
- డిజిటల్ దిశగా ఏపిఎస్ ఆర్ టీ సీ అడుగులు

**ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయిరెడ్డి**



అమరావతి /విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యావిధానం అనేక ఇతర రాష్ట్రాలకు(దేశానికే) ఆదర్శంగా నిలుస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా సోమవారం పలుఅంశాలు వెల్లడించారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత, తీసుకొచ్చిన సంస్కరణలు, ఇంగ్లిష్ మీడియం, మనబడి నాడు-నాడు, అమ్మ ఒడి వంటి పథకాలను ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఉన్నత స్థాయి బృందాలు పరిశీలించాయని ఈ మేరకు ఆయా రాష్ట్రా ల్లో అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాయని అన్నారు. తమిళనాడులో ఇంగ్లీష్ మీడియం,

తరువాయి 2లో..

## జివిఎంసిలో “డయల్ యువర్ మేయర్” మరియు “స్పందన” కార్యక్రమములు నిర్వహణ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో పాత సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహించగా, 20 ఫోన్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు అందినవి. స్పందన కార్యక్రమం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలసి మేయర్ నిర్వహించారు. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరింగ్ విభాగమునకు 03, పట్టణ ప్రణాళికా విభాగమునకు 11, పబ్లిక్ హెల్త్ విభాగమునకు 03, రెవెన్యూ విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 01, ఇతరులు 01, మొత్తము 20 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

**“స్పందన” కార్యక్రమంలో స్వీకరించిన 82 ఫిర్యాదులు:**

“స్పందన” కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 03, రెండవ జోనుకు 04, మూడవ

తరువాయి 2లో..



## గిరాడా అప్పన్న అకాల మరణం వైకాపా కు

# కాలనీ వాసులకు తీరని లోటు



గాజువాక : (విజయభాను న్యూస్ ): ఈరోజు 87వ వార్డు సీనియర్ నాయకులు, కణితి అంబేద్కర్ కాలనీ అధ్యక్షులు, కణితి గ్రామ దేవతల సేవకుడు గిరాడా అప్పన్న అకాల మరణం చింతిస్తూ 87వ వార్డు వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించి అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అయిన ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళులర్పించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మాట్లాడుతూ అప్పన్న ప్రమాదవశాత్తు మరణించడం వలన వైఎస్ఆర్ పార్టీకి, కణితి అంబేద్కర్ కాలనీ, కణితి గ్రామాననికీ అప్పన్న మరణం తీరని లోటని, అలాగే వైయస్సార్ పార్టీ కి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

87 వ వార్డులో ప్రతి సంవత్సరం జరిగే అమ్మవారి పండగలకి ముందు ఉండి జరిపించేవారని,కణితి అంబేద్కర్ కాలనీ కి అధ్యక్షుడు గ ఉండీ, ప్రజలతో మమేకమై ప్రతి పనికి చేదోడు వాదోడుగా వుండే వారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన మరణము తీరని లోటని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజు, అప్పడు, ఈశ్వరరావు, బలిరెడ్డి నాగేశ్వరావు, ఎస్.రమణ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# ఆగిపోయిన బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు కె. సురేంద్ర



అరకులోయ (విజయభాను న్యూస్) మండలంలోని బొండం పంచాయతీ లో . పర్యటన లో భాగంగా కొత్తవలస జయంతి వలస మధ్యలో సి ఏ జి గ్రాంట్ ద్వారా 2019-20లో 1కోటి 94లక్షలు తో మంజూరై మధ్యలో ఆగిపోయిన బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలనీ, ఈ బ్రిడ్జి పూర్తి కానందువలన చుట్టు ప్రక్కల గ్రామస్తులు వర్షకాలం గెడ్డలు దాటలేక తీవ్ర అవస్థలుపడుతున్నారు. నిత్యావసర సరుకులు కొనుక్కోవాలి అనుకున్న అలాగే స్కూల్, కాలేజీలకు పిల్లలు వెళ్ళాలి,అన్న మార్గ మధ్యలో పెద్ద గెడ్డ ఉండటం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంబంధిత కాంట్రాక్టు కు పెండింగ్ బిల్లులు చెల్లించి బ్రిడ్జి పనులు సకాలంలో పూర్తి చేసి పలు గ్రామాలకు బ్రిడ్జి మరియు రోడ్డు సౌకర్యాలు కల్పించాలని కిల్లో సురేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు జి. బుజ్జి బాబు, కె అప్పన్న గిరిజన సంఘం నాయకులు పి. రామన్న పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపీ విద్యా విధానం దేశానికే ఆదర్శం

అమ్మఒడి, తెలంగాణలో మనబడి నాడు నేడు వంటివి కొన్ని ఉదాహరణలని అన్నారు. రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ పథకం కొండంత అండగా నిలుస్తోందని రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే తెలిపిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ పథకం కింద 16.57లక్షల మందికి రూ.5,748 కోట్లు ఖర్చు చేసి ఉచితంగా వైద్యం, శస్త్రచికిత్సలు అందించిందని అన్నారు. 2.10 లక్షల కోవిడ్ రోగులకు రూ.732.16 కోట్లతో ఉచిత వైద్యం అందించిందని అన్నారు. 8.28 లక్షల మందికి ఆరోగ్య ఆసరా కింద రూ. 545.15 కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. క్యాన్సర్ బాధితులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాష్ట్రంలో పూర్తిస్థాయి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు, తిరుపతిలలో అధునాతన క్యాన్సర్ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తోందని అన్నారు. అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక్కో ఆసుపత్రి 600 పడకలతో ఏర్పాటు కానుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార డెయిరీ దిగ్గజం అమూల్ తో కలిసి అమలు చేస్తున్న జగనన్న పాల వెల్లువ ద్వారా పాడి రైతులకు భద్రత, ఆర్థిక భరోసా లభిస్తోందని అన్నారు. ప్రైవేటు డెయిరీల అడ్డగోలు దోపిడీకి కళ్లెం పడిందని అన్నారు. అమూల్ రాకతో పాడి రైతులకు మంచి ధర లభిస్తుందని, గత 15 నెలల్లో లీటర్ పై రూ.12 పెంచడం జరిగిందని అన్నారు. జగనన్న పాల వెల్లువతో మెరుగైన పద్ధతిలో చెల్లింపులు జరుగుతున్నాయని అన్నారు. గతంలో కొలతలు పేరిట మోసాలు జరిగేవని, ప్రైవేటు డెయిరీలు ఏటా లీటర్ కు రూ2-5కి మించి పెంచేవి కావని గుర్తుచేసారు. ఏపీఎస్ ఆర్టీసీ డిజిటల్ దిశగా అడుగులు వేస్తోందని ఇప్పటివరకు బస్సుల్లో టికెట్లు కొనుగోలు చేసే ప్రయాణికుల నుంచి సదరు మొత్తాన్ని నగదు రూపంలోనే మాత్రమే వసూలు చేస్తున్నారని, యూనిఫైడ్ టికెటింగ్ సిస్టంతో ఇకపై డిజిటల్ చెల్లింపులను కూడా స్వీకరించేందుకు ఆర్టీసీ మార్గం సుగమం చేస్తోందని అన్నారు. టికెట్ ఇష్యూ యింగ్ మెషిన్స్ స్థానంలో ఇ-పాస్ మెషిన్ల ద్వారా టికెట్ల జారీ చేయనుందని అన్నారు. రివర్స్ టెండరింగ్ పద్ధతిలో అభిబస్ ని ఎంపిక చేయడం జరిగిందని ఇక ఆర్టీసీకి సంబంచిన అన్ని రకాల సేవలకూ ఏకీకృత వ్యవస్థ అందుబాటులోకి రానుందని విజయసాయిరెడ్డి అన్నారు.

## జివిఎంసిలో "డయల్ యువర్ మేయర్" మరియు "స్పందన" కార్యక్రమములు నిర్వహణ

జోనుకు 16, నాలుగవ జోనుకు 13, అయిదవ జోనుకు 16, ఆరవ జోనుకు 08, ఏడవ జోనుకు 02, ఎనిమిదవ జోనుకు 07, మెయిన్ ఆఫీసునకు 13, మొత్తము 82 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమం అనంతరం కమిషనర్ మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్, "స్పందన" కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కార మార్గం చేపట్టి, సమస్యలు పరిష్కారమైనవీ, లేనివీ ఫిర్యాదు దారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ వారం వచ్చే ఫిర్యాదులు వచ్చే వారం మరలా రాకుండా ఉండేటట్లు నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించాలన్నారు. పైన తెలిపిన ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎ.వి. రమణి, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, సిసిపి ఎ. ప్రభాకర రావు, జెడి(అమృత్) విజయ భారతి, సిఎంఒహెచ్ డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, డి.సి.(రెవెన్యూ) పి. నల్లనయ్య, డిఇఒ శ్రీనివాస రావు, సెక్రటరి ఎం.వి.డి. ఫణిరాం, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, డిపిఒ సూర్యకుమారి, ఎసిపి రమణ మూర్తి, పర్యవేక్షక ఇంజినీర్లు రాజా రావు, కె.వి.ఎన్. రవి, వేణు గోపాల్, శివ ప్రసాద్ రాజు, శ్యాంసన్ రాజ్, గోవింద రావు, ఎఫ్.ఎ.& ఎ.ఒ. మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.

### బలవంతపు వసూళ్లు మా ప్రభుత్వ విధానం కాదు

స్పష్టం చేశారు. పన్నులు కట్టలేదని ఇంటికి తాళం వేయమని అధికారులకు ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదన్నారు. అయితే కొంత మంది అధికారులు అలా చేశారని తన దృష్టికి వచ్చిందని.. అసలు ఏం జరిగిందనే విషయాన్ని తెలుసుకుంటున్నట్లు చెప్పారు. అవసరమైతే అధికారులపై చర్యలు తీసుకుంటామని బొత్స తెలిపారు.

# ముస్లిం వదువరుల పరిచయ వేదిక




అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : ముస్లిం వెల్ఫేర్ సొసైటీ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆదివారం దొండపర్తి లో గల హెూటల్ సింకా గ్రాండ్ లో సొసైటీ అధ్యక్షుడు హైదారాలి సింకా అధ్యక్షత న జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ లో 2022 జనవరి 7వ తేదీన మొదటిసారి గా ముస్లిం వదువరుల పరిచయ వేదిక నిర్వహించామని తెలిపారు. ప్రతినెల ఇటువంటి కార్యక్రమం తమ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.వారి వారి అర్హతలబట్టి వధూవరుల ను తల్లిదండ్రులు ఎంపిక చేసుకోవచ్చన్నారు.పెద ముస్లిం కుటుంబాలు తమ సొసైటీ ని సంప్రదిస్తే ఉచితంగా వివాహాలు చేస్తామని తెలిపారు.అదేవిధంగా పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా (సున్తీ)కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇటువంటి సేవకార్యక్రమాలకు ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదని ఆయన తెలిపారు. సుమారు 150 మంది ముస్లిం వధూవరుల కోసం వారి వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ హాజీ మీర్ అబ్బాస్ హుసేన్, కార్యదర్శి హాజీ సయ్యద్ అమీర్ జాన్,ట్రెజిరెర్ షేక్ అహమ్మద్ వలి,గౌరవ అధ్యక్షులు హజీ షేక్ అబ్దుల్ మునీర్,కమిటీ సభ్యులు జనాబ్ హాజీ మొహమ్మద్ హాబీబ్,జనాబ్ హాజీ రెహముతుల్లా, జనాబ్ మొహమ్మద్ షరీఫ్,జనాబ్ మొహమ్మద్ లుక్మాన్,జనాబ్ అషుగర్ అలీ (పి ఓ పి)తదితరులు పాల్గొన్నారు.

## తడక గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### సిపిఎం చిట్టంనాయక్, బల్ బదర్ డిమాండ్



అరకులోయ (విజయభాను న్యూస్)14వ ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించి, పంచాయితీ నిధులను కాజేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం,పంచాయతీలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగవిఫలంచెందిందనీ,పంచాయతీలకు వచ్చిన 14వ ఆర్థిక సంఘం నిధులను పంచాయితీ అభివృద్ధికె కేటాయించాలని సోమవారం తడక గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన , కార్యక్రమం చేపట్టరు. సిపిఎం నాయకులు బల్ బదర్ మాట్లాడుతూ

అరకు వేలి మండలం గన్నెల పంచాయతీ పరిధిలో గల తడక గ్రామంలో డ్రైనేజీ, సిసి రోడ్లు,వీధి దీపాలు లేకపోవడంతో అస్తవ్యస్తంగా మారి అభివృద్ధికి దూరంగా ఉన్న తడక గ్రామం, స్థానిక వార్డు మెంబర్ కు సర్పంచ్ కు ఎన్నో సార్లు విన్నవించిన స్పందించడం లేదు, ఎన్నికల సమయంలో మాత్రం డ్రైనేజీ, సి సి రోడ్డు, వీధి దీపాలు, ఏర్పాటు చేస్తామని చెప్పి పంచాయతీ లో గెలిచిన సర్పంచ్ ప్రచరం చేసి గెలిచారు, తీరా గెలిచినాక గ్రామాలకు రాకుండా ప్రజా సమస్యలు తెలుసుకోకుండా ప్రజల సమస్యలు గాలికి వదిలేసిన పరిస్థితి. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడిందన్నారు సమస్యలను దృష్టిలో ఉంచుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నో సార్లు తెలియజేయడం జరిగింది కనీసం స్పందించకుండా ముండిగా వ్యవహరిస్తున్నారని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం చేయడం జరిగిందనారు ,ఈ ఒక్క గ్రామంలో నే కాదు గన్నెల పంచాయతీ లో ఆనుకుని ఉన్న అన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో అధికారులు ప్రజాప్రతినిధులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పంచాయతీ పరిధిలో గల గ్రాములకు సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు వీధి దీపాలు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, ప్రజాసమస్యలు తీర్చలేని మొండిగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు దీటుగా ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమాలు చేయడం జరుగుతదనీ బలభదర్ అన్నారు ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ రామ్మూర్తి, గ్రామస్తులు తామల సింహాద్రి, కిల్లో. జగన్నాథం కిల్లో.ఆనంద్ కొర్రా గుండు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన ఉక్రెయిన్ నుంచి తిరిగొచ్చిన విద్యార్థులు

పడుతున్న విద్యార్థులను సురక్షితంగా వెనక్కి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. తన ఆదేశాలను అందుకున్న వెంటనే వారంతా రంగంలోకి దిగారని చెప్పారు. విద్యార్థులను సురక్షితంగా తీసుకొస్తూ చేసిన ప్రయత్నాలను ఎప్పటికప్పుడు అధికారులు తనకు నివేదించారని తెలిపారు. మీరంతా(విద్యార్థులు) రాష్ట్రానికి చెందినవారని, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నప్పుడు మీ బాగోగులు చూసుకోవడం తమ బాధ్యతని సీఎం జగన్ తెలిపారు. దాన్ని అధికారులు సక్రమంగా నిర్వర్తించారని చెప్పారు.

విద్యార్థులను సురక్షితంగా తీసుకురావడంలో సమర్థవంతంగా వ్యవహరించిన అధికారులను సీఎం వైఎస్ జగన్ అభినందించారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యకు తగిన పరిష్కారం లభించేలా మార్గాలను అన్వేషించాలని అధికారులను సీఎం అదేశించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని తెలిపారు. తర్వాత విద్యార్థులతో వివిధ అంశాలపై సీఎం కొద్దిసేపు మాట్లాడారు. విద్యార్థుల చదువులు గురించి ఆరా తీశారు. విద్యార్థులు వారు కోర్సులను ఎంతవరకు పూర్తిచేశారో తెలుసుకున్నారు. తదుపరి వారి కోర్సులు కొనసాగించేందుకు ప్రత్యామ్నాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పరంగా అండగా నిలుస్తామని సీఎం వైఎస్ జగన్ విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# ఆంగ్లం లో శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయిని నాగజ్యోతి




విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఎస్.సి.ఈ.ఆర్.టి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆంగ్ల భాష ఉచ్చారణ పై తర్ఫీదు ఇచ్చేందుకు రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రమం ఈ నెల 15 వ తేదీ నుండి 19వ తేదీ వరకూ 5 రోజులు విజయవాడ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి ఆంగ్లభాష లో ప్రావీణ్యం ఉన్న ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరిగింది. మన విశాఖపట్నం జిల్లా నుంచి ముగ్గురు ఉపాధ్యాయినిలను (పి.వి.ఎం.నాగ జ్యోతి, కె.వి.ఎల్.ప్రవీణ, ఎ. రమనశ్రీ) స్టేట్ రిసోర్స్ పర్సన్స్ గా ఎంపిక చేసి, ఈ కార్యక్రమం లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ముగ్గురు ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి శిక్షణ పూర్తి చేసుకుని సర్టిఫికెట్స్ అందుకునన్నారు. అనంతరం వీరు జిల్లాలోని ఇతర ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. లిఆంగ్ల భాష ఉచ్చారణ -శబ్దాలులి అనే అంశంపై రాష్ట్ర స్థాయి విద్యా పరిశోధన శిక్షణ మండలి, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎస్.సి.ఈ.ఆర్.టి డైరెక్టర్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కి ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జైరాజు , మల్లారెడ్డి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు వికాస్ , జరీనా శిక్షణ ఇవ్వడం జరిగింది.

## తెలుగమ్మాయి మొదటి సెట్ కామన్ పోస్టర్ విడుదల




విశాఖ సిటీ (విజయభాను న్యూస్): ఏప్రిల్ 16 న వుడా అరేనా లో లో జరగనున్న తెలుగమ్మాయి 2022 మొట్ట మొదటి జాబితా కామన్ పోస్టర్ ను సోమవారం విడుదల చేసారు. ఇప్పటికి 250 మంది పోటీలలో ఆసక్తి చూపిస్తే అందులో మొదటి విడత గా 75 మందిని ఎంపిక చేశామని ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ తెలిపారు. తెలుగు సంప్రదాయం చాటి చెప్పే ఈ పోటీలలో నేవీ మహిళలు కూడా పాల్గొనడం , మన కు గర్వ కారణమని అన్నారు.

# ఏపీ శిష్టకరణ అభివృద్ధికి కృషి



తిరుపతి /విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అన్ని జిల్లాల సమీక్షలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ కంటి మహంతి అనూష పట్నాయక్ చిత్తూరు జిల్లాలో పర్యటించారు. తిరుపతిలో సమీక్షల తదుపరి ఎతిరుమల చేరుకుని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జనరంజక పాలనతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంఘము రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ఎన్. కె. మహంతి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు కె. నాగేశ్వర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయతి ఉమామహేశ్వర రావు, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందీ విభాగంలో లీలకు డాక్టరేట్

**ఉత్తర్వులు అంజేసి అభినందించన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : హిందీ విభాగ పరిశోధక విద్యార్థిని మిడతాడ లీలకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ పూర్వ ఆచార్యులు సయ్యద్ మెహరూన్ పర్యవేక్షణలో చిత్ర ముద్గల్ నవల ఉపన్యాసాలలో స్త్రీ జీవన ఘర్షణ' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. సోమవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను లీల స్వీకరించారు. కార్యక్రమంలో ఏయూ సీడీసీ డీన్, హిందీ విభాగాధిపతి ఆచార్య ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిడతాడ లీలను విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

# సామాజిక బాధ్యతతో మెలగాలి పాలకమండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ




ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : సమాజంలో ప్రతీ వ్యక్తి సామాజిక బాధ్యతతో నడచుకోవాలని ఏయూ పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ అన్నారు. సోమవారం ఏయూ హెచ్ఆర్డిసి సెంటర్లో మహాత్మగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్తో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇతరులకు సహాపయడటం ఒక అలవాటుగా మార్చుకోవాలనిసూచించారు. విద్యార్థులను మలచి, మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను అధ్యాపకులు స్వీకరించాలని సూచించారు. సోషల్ వర్క్ విభాగం విశ్రాంత ఆచార్యులు ఎం.లక్ష్మీపతి రాజు మాట్లాడుతూ విభిన్న శాస్త్ర సంబంధమైన పరిజ్ఞానాన్ని నేటితరం యువత కలిగి ఉండాలన్నారు. నూతన విద్యావిధానం దీనిని ప్రోత్సహించే విధంగా ఉందన్నారు. విద్యార్థి మూర్తిమత్వ వికాసానికి దోహదపడే కార్యక్రామలను నిర్వహించాలన్నారు. మంచి మానవత్వం కలిగిన వ్యక్తులను తయారు చేసే విధంగా కృషిజరగాలన్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ శిక్షణ కార్యక్రమాల విధానాన్ని వివరించారు.కార్యక్రమంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అధ్యాపకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను బూత్ స్థాయిలో తీసుకువెళ్ళి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



ములగాడ : (విజయభాను న్యూస్ ) : బీజేపీ రాష్ట్ర పార్టీ అదేశాలు మేరకు 61 వార్డ్ నకు చెందిన బీజేపీ శక్తి కేంద్రముల ప్రముఖుల సమావేశం సోమవారం మల్కాపురం లో జరిగింది. ఈ సమావేశములో బీజేపీ విశాఖ యువవమొర్చా అధ్యక్షులు కళ్ళ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను బూత్ స్థాయి లో తీసుకువెళ్ళి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. 61 వ వార్డ్ అధ్యక్షుడు పంచ దార్ల అప్పలరాజు జరిగిన ఈ కార్యక్రమంలో యువ మోర్చా కార్యకర్తలు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# నగరాన్ని శుభ్రంగా ఉంచండి

**జీవీఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో ఖాళీ స్థలాలలో చెత్త పడే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు నగర ప్రజలే ముందుకు వచ్చి ఆ ప్రాంతాన్ని దత్తత తీసుకొని ఆకర్షణీయంగా ముగ్గులతో అలంకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 6వ జోన్, 88వ వార్డు పరిధిలోని నరవ, సత్తివానిపాలెంలో, పెద్ద నరవ, గవర జగ్గయ్య పాలెం, దువ్వాడ టిడ్కో కోలని తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ మొల్లి ముత్యాలుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో పాల్గొని చెత్త పడే ఖాళీ ప్రదేశాలను గుర్తించి చెత్త వెయ్యకుండా ఆ ప్రాంతాన్ని ప్రజలే దత్తత తీసుకొని ఆకర్షణీయ రంగులతో అలంకరించాలని సూచించారు. ప్రజలు ఎవరూ కూడా ప్లాస్టిక్ వినియోగించరాదని, గుడ్డ సంచులను వాడాలని ర్యాలీలో ప్రజలకు అర్థమయ్యే విధంగా నినాదాలు చేశారు. తడి-పొడి చెత్తను పారిశుద్ధ కార్మికులకు వేరు చేసి ఇవ్వాలని, తడి చెత్తతో ఇంట్లోనే సేంద్రియ ఎరువు తయారు చేయాలని సూచించారు. నగరంలో ఎక్కడపడితే అక్కడ పోస్టర్లు దర్శనమిస్తున్నాయని అటువంటి పోస్టులు కనిపించకుండా నగరాన్ని పోస్టర్

ఫ్రీ సిటీగా చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్త అధికంగా పడుతున్న నరవలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రహరీ గోడకు కమిషనరే స్వయంగా రంగులద్దారు. అనంతరం, వార్డులో నిబద్ధతతో పని చేసిన ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. స్థానిక కార్పొరేటర్ వార్డులో ఉన్న సమస్యలను తెలిపారని వాటిలో ముఖ్యంగా పెదనరవలో క్రీడా మైదానం, గ్రామ పంచాయతీకి ప్రహరీ గోడ నిర్మాణం, హై స్కూల్ ఉన్న ప్రాంతంలో జూనియర్ కాలేజీ కొరకు అదనపు గదుల నిర్మాణం, నరవ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు చేయడం లేదని, ప్రభుత్వ స్థలంలో ఆసుపత్రిని విస్తరించాలని, కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టాలని, సత్తివానిపాలెంలో ఉన్న పేదలకు టిడ్కో గృహాలు మంజూరు చేయాలని, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ దీపాలు, "హై మాస్ట్" లైట్స్ ఏర్పాటు చేయాలని, మేఘాద్రి గెడ్డ రిజర్వాయరు కు స్థలం ఇచ్చిన వారికి నేటి వరకు ఉపాధి చూపించలేదని, వారికి ఉపాధి కల్పించాలని షీలానగర్ నుండి సబ్బవరం,

దువ్వాడ రోడ్లను వెడల్పు చేయాలని, సత్తివానిపాలెం గ్రామ బయట మరణించిన వారిని ఉంచుటకు ఒక షెడ్డు నిర్మించాలని, మంగళపాలెం ఎనిమిది వేల గృహాస్తులు నివసిస్తున్నారని, నేటికీ వారికి సరైన రోడ్డు మార్గం లేదని, ఒక బరియల్ గ్రౌండు నిర్మించాలని, ఎస్.ఆర్.గార్డెన్స్, గవర జగ్గయ్య పాలెం గ్రామం తదితర ప్రాంతాలలో నివసిస్తున్న వారికి మురుగు పోయే మార్గాలు ఏర్పాటు చేయాలని తెలిపారని, పైన తెలిపిన సమస్యలను కొన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతోందని, మరికొన్నింటిని వార్డు అభివృద్ధి ప్రణాళికలో చేర్చి అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని కమిషనర్ తెలిపారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శ్రీధర్, ఎసిపి ఐ.వి.రమణ మూర్తి, ఎడిహెచ్ ఎం. దామోదర రావు, సెక్రటరి ఎం.వి.డి. ఫణిరాం, కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ బాబు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# వీరుమామా ఆధ్వర్యంలో ఏప్రిల్ 16 న విశిష్ట తెలుగు పురస్కారాలకు ఆహ్వానం




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రముఖ ఈవెంట్ డైరెక్టర్ వీరుమామా ఆధ్వర్యంలో ఏప్రిల్ 16 న వుడా చిల్డ్రన్'స్ ఏరినా లో తెలుగమ్మాయి మరియు విశిష్ట తెలుగు పురస్కారాలు వేడుక జరగనున్నట్లు మీడియా సమావేశంలో తెలియచేసారు . విభిన్న రంగాల లో ముఖ్యంగా మన తెలుగు సంస్కృతి ని పరిమళింప చేసిన వారు మరియు ఏ రంగం లో ఐనా తమ ప్రతిభ కనబరిచిన వారు ఈ పురస్కారాలకు నమోదు చేసుకోవచ్చని , ఏప్రిల్ 5 వ తేదీ లోపు 9912999949 వాట్సాప్ నంబర్ కు పూర్తి వివరాలు , ఫోటోలు పంపాలని కోరారు. ప్రముఖుల చేతుల మీదుగా పురస్కార గ్రహీతల కు సన్మానం ఉంటుందని తెలియజేశారు.

# గౌలి గ్రామంలో ఓపెన్ బ్లాస్టింగ్ చేస్తున్న ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రై॥లిమిటెడ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ జిల్లా, డుంబ్రిగుడ మండలం, కించుమండ పంచాయితీ గౌలి గ్రామంలో జాతీయ రహదారి అవసరాల కోసం సర్వే నెం.38లో 30 ఎకరాల్లో క్వారీ తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఆ క్వారీ భినామీదారులను ఎస్ఆర్సి కంపెనీ పోత్సహించి తవ్వకాలు చేస్తున్నారు. గిరిజనులకు చాలా వాగ్ధానాలు చేసి నట్టేట్లో ముంచేశారు. గౌలి గ్రామంలో 14 కుటుంబాలు నివశిస్తున్నాయి. అందులో 13 ఇళ్లు రేకుల షెడ్లు, ఒకటి పెంకుటిళ్లు. వీరంతా కొండపోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ క్వారీ తవ్వకాల వల్ల ఉపాధికి తీవ్రమైన విఘాతం కలిగింది. భినామీ పేరుతో క్వారీ లీజుకు తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో ఓపెన్ బ్లాస్టింగ్ చేయకూడదు. పగలు మాత్రమే క్వారీ తవ్వకాలు చేయాలి. వాటన్నింటినీ ఎస్ఆర్సి కంపెనీ బహిరంగంగా ఉల్లంఘిస్తుంది. ఓపెన్ బ్లాస్టింగ్ రాత్రివేళ చేయటం వల్ల ఆ గ్రామంలో నివశిస్తున్న వారికి కంటిమీద కునుకులేకుండా బిక్కుబిక్కుమని గడుపుతున్నారు. ఓపెన్ బ్లాస్టింగ్ వలన చుట్టు పక్కల వేసుకున్న కాఫీ, జీడితోటలు, పచ్చటి పొలాలు, చింతచెట్లు దుమ్ముధూళ్లితో నిండిపోయాయి. స్మశానాన్ని కూడా ఆక్రమించి రాళ్లతో నింపేశారు. స్మశానాన్ని కూడా కబ్జా చేశారు. బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు గోడలకు పగుల్లు వస్తున్నాయి. బొజ్జిబాబు తండ్రి పోతన్న ఇళ్ళు గోడ నిటారుగా పగిలింది. ఏ వైపు నుంచి ఏ ప్రమాదం వస్తుందోనని ఇళ్లలో ప్రశాంతంగా పడుకోవడానికి కూడా భయపడుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి ఎక్కడి నుంచి అయినా నల్లరాయి పిక్కలు తీసుకొచ్చి నిర్మాణం చేస్తామని టెండర్లో పేర్కొన్నారు. కాని దానికి భిన్నంగా నిబంధనలను తుంగలోతొక్కి గౌలి క్వారీలో బ్లాస్టింగ్లు నిర్వహించి ఎస్ఆర్సి కంపెనీ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంది.

ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రై॥ లిమిటెడ్, అధికారులు తీవ్రమైన ఒత్తిడిచేసి క్వారీ ఒప్పందం చేశారు. ఆ ఒప్పందాన్ని గౌలి గ్రామానికి అమలు చేయలేదు. క్వారీ ప్రక్కనుండి ముళ్ళ కంచెలు వేయడంతో చిన్న పిల్లలు, తల్లిదండ్రులు కొండచుట్టూ తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ గ్రామంలో ఉన్న పిల్లలు 6 కి॥మీల దూరంలో వున్న స్కూల్కి వెళ్ళలేని పరిస్థితి నెలకొన్నది. పక్కా ఇళ్లు నిర్మాణం, కమ్యూనిటిహాల్, రోడ్డు నిర్మిస్తామని చెప్పినప్పటికీ నేటికి కార్యరూపం దాల్చలేదు. మంచినీరు కోసం వేసిన బోర్ కూడా ఓపెన్ బ్లాస్ట్ వల్ల అర్ధాంతంగా ఆగిపోయి మంచినీరు కూడా కరువైంది. త్రాగడానికి మంచినీరు దొరకక ఇబ్బందులు పడుతున్నారు.

ఈ క్వారీ తవ్వకాల్లో ఏ ఒక్కరికి కూడా పని ఇవ్వలేదు. జీవించే హక్కు, మానవహక్కుల్ని ఉల్లంఘిస్తున్నారు. క్వారీని పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు కూడా పట్టించు కోవడంలేదు.

కావున తమరు జోక్యం చేసుకొని గౌలి క్వారీ తవ్వకాలు తక్షణమే నిలిపివేయాలి. గ్రామంలో నివశిస్తున్న కుటుం బాలను ఆదుకోవాలని కోరుతున్నాం.

# ఘనంగా పోతినప్రసాద్ పుట్టినరోజు వేడుకలు

మధురవాడ : ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలిసినవాడే భవిషత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటుండు అన్నది 6వార్డు వైసిపి నాయకులు అనూష క్యాటరింగ్ అధినేత పోతిన ప్రసాద్ కి సరిగ్గా వర్తిస్తుంది. సోమవారం అయన పుట్టిన రోజు సందర్భంగా అతని అభిమానులు నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి.

ఈ సందర్భంగా పోతిన ప్రసాద్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా సుమారు 200 మందితో రక్తదాన శిబిరం నిర్వహించారు. అదే విధంగా 100 మంది నిరుపేదలకు అన్నదానం కార్యక్రమం మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గున్న వారికీ ఆయన చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు పట్ల పోతిన ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ అడ్మిన్ బి.అరుణ, వేదాంత హాస్పిటల్స్ డాక్టర్ శివ కుమార్, పవన్, పోతిన చంటి,తరుణ్, సంతోష్ నాయుడు,కింజరాపు భారత్, ఎస్ కె రజాక్,జయరామ్, ఆర్. లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## ఆయా కాలల ప్రజల అనుభవాలు

ఆయాకాలాల ప్రజల అనుభవాల, భావాల, అభి రుచుల, ఇష్టానిష్టాల, సుఖదుఃఖాల, భౌతిక ఆధ్యాత్మిక విషయాల సంపుటీకర ణమే సాహిత్యం. సాహిత్యంలో అంతర్భాగాలైన పదజాలం, సామెతలు, కవిత్వం ప్రతిదానిలోను ఏదో కొంత సాంస్కృతిక విశేషం లభించవచ్చు. కాలపరిణామంలో, ఆచార సంప్రదాయాల్లో, జీవన సరళిలో ఎన్నోరకాల మార్పు లు చోటుచేసుకోవచ్చు. కొన్ని పూర్తిగా పోవచ్చు. పాక్షికంగా మారవచ్చు. కొత్తవి ప్రారంభం కావచ్చు. వీటికి పరిసర ప్రాంతీయ భాషా సాహిత్య మత వ్యాపార సంబంధాల హేతువు కావచ్చు. దాడులు కావచ్చు. పాలకసంస్కృతి ఆచారాల అనుకరణలు కావచ్చు. సాహిత్యం సంస్కృతీపరిణామాల అవగాహనకు ఆధారభూతంగా ఎలా నిలుస్తుందో వైవిధ్యభరితమైన అంశాలు మచ్చుకు కొన్ని.. ఈ పిల్ల పదహారణాల తెలుగు అమ్మాయి. పిల్ల పదం ఏనాటిది? శాతవాహన కాలంనాటి గాథాసప్తశతిలో తొలిసారి కనిపిస్తుంది. అంతకుముందే జన వ్యవహారంలో నిత్యం వాడుకలో ఉన్న పదం. అంటే ఒక పదం వెనుక వేల ఏళ్ళ చరిత్ర ఉన్నట్లే కదా. మరి పదహారణాల తెలుగు అమ్మాయి అని ఎందుకనాలి? పదిహేడు అనవచ్చు. పద్నాలుగు అనవచ్చు, 20 అణాలు అనవచ్చు కదా! నిజాం కాలంలో ఉన్న ద్రవ్య మారకం ఇది. అణా అంటే ఆరు పైసలు. 16 అణాలు అంటే 96 పైసలు. నిజాంకాలంలో 96 పైసలే రూపా యి కింద లెక్క. బ్రిటిషాంధ్రలో నూరుపైసలకు రూపాయి. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ ముఖ్యమంత్రి అయినప్పుడు నిజాం రుపీ ని బ్రిటిష్ రూపాయిని సమానం చేశారు. అయితే జనంలో సెంట్ పర్సెంట్ (నూటికి నూరుశాతం) అనే దగ్గర పదహారణాలు అనే జాతీయమే వాడుకలో ఉంది. మనం 25 పైసలకు చారాణా (24 పైసలు) అనీ, 50 పైసలకు (48) ఆఠాణా, 75 పైసలకు (72) బారాణా అనీ వ్యవహారానికి వాడుతూ సర్దుకున్నాం. ఇది చరిత్రలోని ఒక పరిణామానికి సాక్ష్యం. ఈ రోజు పెళ్ళిలో మాంగల్యధారణ అన్నది ప్రధానాంశం. నిజానికి ముహూర్తం అంటే నిర్దేశిత సమయమేం కాదు. దాదాపు 40 నిమిషాలు ఉంటుంది. పురోహితులు సరిగ్గా మధ్యలో ముహూర్తం పెడతారు. మన సౌకర్యం కోసం కాస్త అటూ ఇటూ అయినా పరవాలేదు. ఆ మూహుర్తంలో కూడా జిలకర బెల్లం పెట్టడమే ముఖ్యం తప్ప మాంగల్యధారణ కాదు. జిలకరబెల్లం, సప్తపది, హోమం ఇవే పెళ్ళికి మూలం. మాంగల్యధారణ తర్వాత కాలంలో వచ్చిన దాక్షిణాత్య ఆచారం. దీని కాలం ఎప్పటిది అని తెలుసుకోవాలంటే సాహిత్యాధారం తోడ్పడుతుంది. తిక్కన.. ఉత్తరాభిమన్యుల వివాహంలో తలంబ్రాలు పోసుకోవడాన్ని వర్ణించాడే తప్ప మాంగల్యధారణ వర్ణించలేదు. పోతన భాగవతంలో..

మ్రింగెడువాడు విభుండని
మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
మ్రింగుమనె సర్వమంగళ
మంగళ సూత్రంబు నెంతమది నమ్మినదో (భాగవతం.8-241)

అని స్పష్టంగా మాంగల్యధారణను చెప్పాడు. అంటే తిక్కన నాటికి లేకుండా పోతనకాలం నాటికి మధ్యలో ఈ ఆచారం వచ్చి స్థిరపడిందని ఊహించాలి. లలితా సహస్రనామం అందరూ పారాయణం చేస్తుంటారు. బ్రహ్మాండ పురాణం ఉత్తరభాగంలో లలితాసహస్రనామం ఉంది. అందులో కామేశబద్ధమాంగల్య సూత్రశోభిత కంధరా అని వస్తుంది. శివుడు పార్వతిమెడలో మంగళసూత్రం కట్టాడని భావం. బ్రహ్మాండ పురాణం గుప్తుల కాలంలో రాయబడిందంటారు. మరి అప్పుడు ఈ ఆచారం ఉందా? ఉన్నట్లు ఆధారాలు లేవు. ఎవరో భక్తాగ్రగణ్యుడు లలితాసహస్ర నామాన్ని బ్రహ్మాండపురాణంలో దూర్చడంలో విజయం సాధించాడు. ఇలా మధ్యలో చేర్చిన వాటిని ప్రక్షిప్తాలని పిలుస్తాం.

చేతులారంగ శివుని పూజింపడేని -
నోరునొవ్వంగ హరికీర్తి నుడవడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
కలుగ నేటికి తల్లుల కడుపు చేటు..

అందరికీ తెలిసిన పోతన పద్యం ఇది. సాధారణంగా అర్థం చెప్పేస్తారు. కాని ఇందులో ఒక సంస్కృతీ విశేషాన్ని పోతన నిక్షిప్తం చేశాడని గమనిస్తే మరింత ఆనందం కలుగుతుంది. అభిషేకప్రియుడు శివుడు, కనుక శివాలయానికి వెళ్ళి శివుని నెత్తి మీద నీళ్లు పోయాలి. ఎందుకు గరళతాపహరణార్థం. అది చేతులారంగ చేయాల్సిందే. విష్ణువు సంకీర్తన ప్రియుడు. అందుకే విష్ణువుకు సుప్రభాతాలు, సహస్రనామాదులు ఉంటాయి. అవన్నీ నోరు నొవ్వంగ చేయాల్సిందే. చేతులారంగ శివుని పూజింపడేని.. నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని.. అంటే అభిషేకప్రియుడు శివుడు. సంకీర్తన ప్రియుడు విష్ణువు. నమస్కారప్రియుడు సూర్యుడు. స్మరణప్రియుడు దత్తాత్రేయుడు. ఆయాదేవతల అభీష్టాల ప్రకారం పూజిస్తేనే మన అభీష్టాలు నెరవేరుతాయి.

# శ్రీవారికి సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

- వైభవంగా శ్రీ సంపత్ వెంకటేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం
- స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ ధర్మకర్త కూన రాము దంపతులు



సంతకవిటి /శ్రీకాకుళం రూరల్ (విజయభాను న్యూస్) : శ్రీకాకుళం జిల్లా,సంతకవిటి మండలం,మిర్తి వలస గ్రామంలో గల శ్రీ సంపత్ వెంకటేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సోమవారం నాడు అట్టహసంగా నిర్వహించారు.ముందుగా ఆలయ ధర్మకర్త కూన రాము దంపతుల ఆధ్వర్యంలో వేకువజాము నుంచే భక్తులు స్వామి వారికి విశేష పూజలు చేశారు.వెంకటేశ్వర స్వామికి వేద పండితుల ఆధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం నిర్వహించారు.మధ్యాహ్నం నుంచి నాలుగు వేల మందికి నారాయణ సేవా నిర్వహించి సాయంత్రం ఉత్సవ విగ్రహాలకు శ్రీలక్ష్మి సమేత పద్మావతి వెంకటేశ్వర స్వామిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.వార్షికోత్సవం సందర్భంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేకంగా అలంకరించారు.అనంతరం కోలాటం,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని తమమొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కూన.రాము మాట్లాడుతూ గత ఏడాది లాగానే ఈ ఏడాది వైభవంగా వార్షికోత్సవం నిర్వహించడం జరిగిందని,వెంకటేశ్వర స్వామి సేవా చేయడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తునానని,ఇంతటి కార్యక్రమంనకు సహాయ సహకారాలు అందించిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలకు శ్రీలక్ష్మి సమేత పద్మావతి వెంకటేశ్వర స్వామిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.వార్షికోత్సవం సందర్భంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేకంగా అలంకరించారు.



*మాతాశిశు సంక్షేమ శాఖ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం (ఉత్తరాంధ్ర) జిల్లాలకు రీజినల్ చైర్ పర్సన్ గా నియమితులై విశాఖపట్నం లో ఉన్న ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు చేపట్టిన మంతెన మాధవి వర్మ కు మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువతో సత్కరించి, పుష్ప గుచ్చెమ్ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న విశాఖపట్నం కాకినాడ పెట్రొలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ (అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ) చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు.*

# మహిళ అదృశ్యంపై కేసు నమోదు

పరవాడ (విజయభాను న్యూస్) : విశాఖజిల్లా పరవాడ పోలీస్ స్టేషన్ లో సోమవారం మహిళ అదృశ్యంపై కేసు నమోదైంది.దీనికి సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాడేరు మండలం బంట్రోతు పుట్టు గ్రామానికి చెందిన పలాసి సుజాత (24) తన భర్త సోమేష్ తో కలిసి స్థానిక జేఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీలో నివాసం ఉంటున్నారు.వీరికి పెళ్లయి నాలుగేళ్లయింది.వీరిది ప్రేమ వివాహం.సోమేష్ సైమలెక్స్ ఫార్మాకంపెనీలో బాయిలర్ ఫైర్ మాన్ గా విధులు నిర్వహిస్తున్నాడు.సోమేష్ 19 వ తారీఖు ఉదయం డ్యూటీకి వెళ్లి తిరిగి మద్యహ్నం రెండు గంటలకి ఇంటికి వచ్చి చూడగా భార్య సుజాత కనబడలేదు.చుట్టు ప్రక్కల బందువుల వద్ద వెతకగా ఎక్కడా ఆచూకి కనపడలేదు.దీంతో సోమేష్ పరవాడ పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేసాడు.పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వర్రావు ఆధ్వర్యంలో హెడ్ సి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# జన నివాసాల మధ్య మద్యం షాపును తొలగించండి

- నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు కు వినతి పత్రం సమర్పణ
- తక్షణమే స్పందించి బార్ యాజమాన్యంతో మాట్లాడిన కేకే రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్ ) : గ్రేటర్ విశాఖ 50 వ వార్డు మురళీనగర్ ప్రాంతంలో ని 48 బస్ స్టాప్ రోడ్ లో నిబంధనలకు విరుద్ధంగా వెలసిన బార్ అండ్ రెస్టారెంట్ ను తీసివేయాలని మురళి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం స్థానిక కార్పొరేటర్ వి ప్రసాద్ ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు కు సీతమ్మధార క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ప్రశాంతతకు మారుపేరు అయిన మురళి నగర్ లో బార్ అండ్ రెస్టారెంట్ నెలకొల్పడం తగదని స్థానికులు తెలియజేశారు. స్కూల్స్ హాస్పిటల్ ఉన్న ఈ ప్రాంతంలో మద్యం వ్యాపారం చేయకూడదు అన్నారు. దీనిపై స్పందించిన కేకే రాజు తక్షణమే బార్ యజమాని తో ఫోన్లో మాట్లాడి ఈ ప్రాంతంలో మద్యం వ్యాపారం చేసే ఉద్దేశాన్ని విరమించుకోవాలని తెలియజేశారు. స్థానిక ప్రజల కోరిక మేరకు మద్యం షాపు ఎత్తివేసే దిశగా ప్రయత్నాలు చేస్తానని కేకే రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ మాస్టారు, ఆర్సీఎం చర్చి స్వామినాథన్, పైడి కృష్ణారావు మాస్టారు, సుబ్బారావు, నాగమణి, అనంతలక్ష్మి, సుధారాణి, ఐద్వా నాయకురాలు నంబాల శ్రీదేవి, యువజన విభాగం నాయకుడు నంబాల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.




# పాడిరైతుల కుటుంబాలకు అండగా హెరిటేజ్



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : పాడిరైతుల కుటుంబాలకు హెరిటేజ్ డెయిరీ అండగా ఉంటుందని డెయిరీ రీజనల్ మేనేజర్ నాగఅప్పారావు అన్నారు. మునగపాక మండలం నాగులాపల్లి గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న పాడిరైతు పగడ అప్పలరాజు కొన్ని రోజులు కిందట పాము కాటుతో మృతి చెందాడు . సోమవారం మృతిని భార్య వెంకటలక్ష్మి కి హెరిటేజ్ డెయిరీ రీజనల్ మేనేజర్ పి నాగఅప్పారావు రూ . రెండు లక్షల 52 వేలు 500 పంపిణీ చేశారు . అదేవిధంగా చంద్రరావు సహజంగా మృతి చెందడంతో మృతిని భార్య కు రూ . 50 వేలు అందజేశారు . హెరిటేజ్ డెయిరీ రైతు ట్రస్ట్ హెడ్ ఎ శ్రీనివాస్ మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ లో పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడిరైతుకు రాయితీపై కృత్రిమ గర్భధారణకు రూ . 50 అదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ ) రూ . 500 లకు చేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం శాఖ హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు , మోహన్ రెడ్డి , సూరిబాబు , పాల సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరావు మొదలైన రైతులు పాల్గొన్నారు .

# ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరం లో జీవన నైపుణ్యాల సదస్సు




అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) :స్థానిక ఎస్.ఆర్.కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల మరియు ఎస్.టి .పి .పి. జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరం 5వ రోజులో భాగంగా జీవన నైపుణ్యాలుపై సదస్సును నిర్వహించారు. కెమిస్ట్రీ ప్రొఫెసర్ దేవరకొండ శాంతి కుమార్ కెరీర్ గైడెన్స్ అంశంపై ప్రసంగిస్తూ విద్యార్థులు అభిరుచికి తగిన విధంగా కోర్సులను ఎంపికచేసు చేసుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలరని తెలిపారు. విద్యార్థులకు వివిధ కోర్సులు వాటి యొక్క ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఇంగ్లీష్ ప్రొఫెసర్ డాక్టర్ కె . ఎం. కె చక్రవర్తి ఆంగ్లభాషా నైపుణ్యాల అభివృద్ధి అనే అంశంపై ప్రసంగిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఇంగ్లీషు భాష యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఉద్యోగ జీవితంలో రాణించాలంటే ఇంగ్లీషు భాష పై పట్టు సాధించడం అత్యంత అవసరమని తెలిపారు. పాత్రికేయులు పణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమిళ భాష కూడా నేర్చుకోవటం అవసరమని తెలిపారు.ఎస్.ఆర్.కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ తంగేటి. వెంకటస్వామి మాట్లాడుతూ ఆంగ్లభాషపై పట్టు సాధించడం కోసం విద్యార్థి దశ నుంచి కష్టపడటం ఎంతో అవసరమని, ఆంగ్ల పత్రికలను చదవడం ద్వారా దీనిని సాధించగలమని తెలిపారు. అనంతరం వాలంటీర్లకు వక్తృత్వం మరియు సంగీత పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ తంగేటి వెంకటస్వామి, ఎస్ .టి పి. పి. జూనియర్ కాలేజ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. భాను ప్రసాద్, జి. రత్నప్రభ, ఎన్.ఎస్.ఎస్. రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్, జి.జి.హెచ్ .కె. ఎస్. ప్రభాకర్, డాక్టర్ దుర్గయ్య, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు

# ఘనంగా గోమంగి మరియు కుమ్మరి వీధి గల్లీలు గ్రామాలలో శంకు దేవుడు విత్తనాల పండుగ



పెదబయలు.(విజయభాను) పూర్వీకుల సాంప్రదాయం ఆదివాసీల సాంప్రదాయ ఆచారల ప్రకారం డప్పు వాయిద్యాలతో దింసా నృత్యం లతో శంకు దేవుడి విత్తనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ పూజారి కుంబిండి వెంకటరమణ, గోమంగి ఉప సర్పంచ్ కూడా మత్యకొండబాబు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ: ప్రతి సంవత్సరం పూర్వీకులు ఆదివాసుల సంప్రదాయం ప్రకారం చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా, ప్రతి ఇంటింటా గ్రామ మునసబు (చల్లనివాడు ) ద్వారా అన్ని రకాల విత్తనాలను సేకరించి శంకు దేవుడు వద్ద శుభ్రపరిచి శంకు దేవుడు వద్ద పూజలు జరుపుతారు తర్వాత గ్రామ పూజారి సేకరించిన విత్తనాలు అంతా ఆకాశం వైపు జల్లితే గ్రామస్తులు విత్తనాలు కింద పడకుండా తాను పట్టుకున్న దుస్తులతో కింద పడకుండా పట్టుకుంటారు ఏ విత్తనాలు గ్రామస్తులు ఒడిలో పడితే అదే విత్తనాలు మంచిగా గా సస్యశ్యామలంగా పాడి పంటలు పండుతాయని ఆదివాసులు నమ్మకం. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి గ్రామంలో అందరికీ విత్తనాలు పంచిపెట్టి నూతన పాడి పంటలు పండించుకునేందుకు కొత్త విత్తనాలు నాటేందుకు ఈ పండుగ జరుపుకుంటారు అదేవిధంగా గ్రామంలో పాడిపంటలు సస్యశ్యామలంగా ఉండాలని గ్రామ దేవతకు గ్రామస్తులు అందరూ కూడా భక్తిశ్రద్ధలతో పూజించి ఘనంగా ఈ విత్తనాల పండుగ పండగ జరుపుకుంటారు ఈ పండుగ జరిగా నీదే ఏ పనులకు కూడా వెళ్ళకూడదని అప్పుడు పూర్వికులు ఆశ్చర్యం అదే పూర్వీకుల సంప్రదాయం ఇప్పుడు ఆదివాసులు ఆచరిస్తున్న ఇటువంటి పరిస్థితి ఉంది. ఈ కార్యక్రమంలో లో ఆర్ సింహాచలం, జే బోంజుబాబు, కే లాలిబాబు, కే సింహాచలం లోచలి భద్రాది రావు, కుంబిండి బోంజుబాబు, కుంబిండి సత్య రావు,గోమంగి సూరినాయుడు, గోల్లోరి రాజేంద్రప్రసాద్,గోమంగి అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

# యు.టి.ఎఫ్ అనంతగిరి మండల శాఖ ఆర్థిక సహాయం




అనంతగిరి, విజయభాను న్యూస్ : క్రీర్తీ॥ శేషులు, చిలకలగెడ్డసి.ఆర్.పి. సోకుల దేముడు కుటుంబానికి యు.టి.ఎఫ్ అనంతగిరి మండలశాఖ ఆర్థిక సహాయం, అనంతగిరి మండలం, చిలకలగెడ్డ కాంప్లెక్స్ సి.ఆర్.పి స్వర్గీయులు లిసోకుల.దేముడులి అకాల మరణం పొందారు. సహృదయం కలిగిన యు.టీ.ఎఫ్ అనంతగిరి మండల కామ్రేడ్స్, దేముడు కుటుంబానికి భరోసాగా 25000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని సతీమణి సోకెలకుమారికి (లేటు దేముడు), కుంటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ ఆర్థిక సహాయాన్ని యు.టీ.ఎప్ జిల్లా నాయకులు శెట్టి. రాంబాబు, మండల అధ్యక్షులు పుడిగి దేముడు కార్యదర్శి టి.రామ కృష్ణం నాయకుడు, ప్రధానోపాధ్యాయులు శ్రీ.దురియ.కోగేశ్వరరావు, దుడ్డు స్వరూప రాణిలి,యు.టి.ఎఫ్ యుటీఫ్ సీనియర్ నాయకులు సమరెడ్డి. నగేష్, బి.ఎస్.ఎన్.పడాల్, పి.వి.రాజు, జె.వై.దొర, నగేశ్వరరావు, కె.వి.వి.ఉషారాణి, స్థానిక ఎంపీటీసీ మూతిబోయిన.సన్యాసి రావు, శిరగం.దేముడు,కృపానందం,అప్పారావు, మొదలగు పెద్దల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిడ్డ సింహచలం, కేత జ్ఞానేశ్వరరావు, పరమేశ్వరరావు, శంకర్రావు, మూతిబోయిన.సురేష్, ఎస్.అర్జున్,నరాజి. మల్లేశ్వర రావు, ఎర్రి బాబు, గ్రామపెద్ద ఎరిబాబు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విశాఖలో సామాజిక మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించిన కోరమండల్

విశాఖపట్నం విజయభాను న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, భారతదేశంలో రెండవ అత్యంత పెద్దదైన ఫాస్ఫటిక్ ఎరువుల తయారీదారు, మురుగప్ప గ్రూప్‌లో భాగం అయిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (బిఎస్ఇ:506395, ఎన్ఎస్ఇ: కోరమండల్) నిజమైన హీరోలైన- విశాఖపట్నం, కాకినాడ కోరమండల్ ప్లాంట్ చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు చెందిన మహిళలతో మహిళా దినోత్సవాన్ని చేపట్టి, జతకలిసి, వేడుకగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 500 మంది మహిళల కోసం ఒక పండగ వాతావరణాన్ని సృష్టించడానికి సంతోషకరమైన ఒక మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని కోరమండల్ నిర్వహించింది, దీనిలో వినోద కార్యకలాపాలు, ఆటలు, విజేతలకు సత్కారాలు ఉన్నాయి. మార్చి 8వ తేదీన నిర్వహించుకొనే మహిళా దినోత్సవం, వేగవంతమవుతున్న లింగ సమానత్వంపై అవగాహనను పెంచడం ద్వారా, జీవితంలోని వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని గుర్తించడం ద్వారా మహిళల విజయాలను గౌరవించుకొనే ఒక అంతర్జాతీయ దినం. 58వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, టౌన్ ప్లానింగ్ ఛైర్మన్ గులిగిందల లావణ్య మాట్లాడుతూ "కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, విశాఖపట్నం వారు నిర్వహించిన మహిళా దినోత్సవాలకు నేను ముఖ్యఅతిథిగా రావడం గౌరవంగా భావిస్తున్నాను. విద్య, ఉపాధి, రాజకీయ, వ్యాపార రంగాల్లో మహిళలు నిష్ణాతులైనప్పుడు మాత్రమే సమాజం సంపన్నమవుతుంది. మా ప్రజలకు మద్దతు అందిస్తున్నందుకు కోరమండల్ యాజమాన్యానికి ధన్యవాదాలు అని చెప్పారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ చాటింపు కార్యక్రమం



భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ వారి ఉత్సవాలు మార్చి 30,31 ఏప్రెల్ 1,2 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో అమ్మవారి ప్రతి రూపంనుశనివారం భీమునిపట్నం పురవీధుల్లో ఊరేగించారు. అమ్మవారి ప్రతి రూపాన్ని తంగేడు పూలతో చక్కగా అలంకరించి, చిడతలు, గరడీలు, మేళతాళాలతో ఊరేగించి తెల్లవారుజామున ఐదు గంటలకు గరగను పాతబస్టాండ్ వద్ద ఉన్న అమ్మవారి చదునుపట్టు వద్దకు తీసుకుని వచ్చారు. ఇక్కడ 10 రోజులు ఉంచుతారు. ఈ కార్యక్రమంలో ,పూజారులు చౌదరి సత్యరాజ్, నూకా వెంకటేష్, మారుతి, ఉత్సవ కమిటీ అద్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి కనకల అప్పలనాయుడు, కోశాధికారి పాసి మధు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసుపల్లి ఎల్లాజి, కో ఆర్డినేటర్ వాడమొదలు జగ్గారావు , ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి .కొండ బాబు,ఆలయ నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి గంటా నూకరాజు, కమిటీ సభ్యులు అల్లిపిల్లి నరసింగ రావు, కె ముత్యాల రావు , కదిరి ఎల్లాజీ, పి యోగి, వాసుపల్లి ఎల్లాజీ రావు ( రంగ ) కాసరపు నాగరాజు, కాసరపు పెద్దఎల్లాజి తదితరులు పాల్గొన్నారు.

# దంత వైద్య శిభిరం

ఆనందపురం : సంగివలస అనిల్ నీరుకొండ దంత వైద్య శాల వారిచే ఆనందపురం మండలం రేగాని గూడెం గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు గ్రామ ప్రజలకు దంతాలను తనిఖీ చేసి వారి యొక్క దంత సమస్యలని పరిష్కరించి మందులు అందజేశారు. ఈ శిబిరంలో సుమారు వంద మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంగి వలస అనిల్ నీరు కొండ దంత వైద్యులు డాక్టర్ కె శ్రీనివాసరావు , డాక్టర్ రష్మిక ,హౌస్ సర్జన్ లు సుజనీ రుబీన,నాగార్జున, పి అర్ వో ఎన్ శ్రీనివాసు సర్పంచ్ మహంతి శివాజీ ,వైస్ ప్రెసిడెంట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్య తో పాటు క్రీడలలో రాణించాలి




గాజువాక : (విజయభాను న్యూస్ ): గాజువాక భాష్యం లిటిల్ చాంప్స్ స్కూల్లో యూకేజీ నుంచి ఫస్ట్ స్టాండర్డ్ కి ప్రమోట్ అయిన పిల్లలకు కన్వకేషన్ సెరెమోనీ పోగ్రామ్ లో సోమవారం పిల్లలకు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ స్టేట్ యాత వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, న్యాయవాది అండి బోయిన లక్ష్మీ విచ్చేసి పిల్లలకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి అండి బోయిన లక్ష్మీ మాట్లాడుతూ భాష్యం విద్యా సంస్థలు ప్రారంభించి 29 సంవత్సరాలుగా అకాశమే హద్దుగా సక్సెస్సే లక్ష్యంగా నడిపిస్తున్న మేనేజ్మెంట్ వాళ్లకి ఈ సంస్థను ఇంత విజయవంతంగా నడిపిస్తున్న టీచర్స్ కు స్కూల్ సక్సెస్ కు కారణమైన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. యూకేజీ నుండి ఫస్ట్ స్టాండర్డ్ కు ప్రమోట్ అయిన పిల్లలకు సర్టిఫికెట్స్ అందజేసి ఆశీర్వదించారు. భాష్యం లిటిల్ చాంప్స్ స్కూల్ చదువులోనే కాకుండా స్పోర్ట్స్ లో పిల్లలకు డిసిప్లేన్ నేర్పించడంలో అగ్రస్థానంలో నిలిచారని ఈరోజు కన్వకేషన్ సాధించిన విద్యార్థులే రేపటి పౌరులు గా సక్సెస్ ను సాధించాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. పిల్లలను ఇంత చక్కగా తీర్చిదిద్దిన భాష్యం లిటిల్ చాంప్స్ స్కూల్ ప్రిన్సిపాల్ భారతి హెచ్ఎం నందికి భాష్యం విద్యా సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ భారతి మాట్లాడుతూ భాష్యం లిటిల్ చాంప్స్ కాన్వకేషన్ ఛార్మిని ప్రోగ్రామ్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర యాత వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ న్యాయవాది లక్ష్మికి ధన్యవాదాలు తెలియ చేసే భాష్యం స్కూల్ సాధించిన విజయాలను తెలియజేశారు. భాష్యం స్కూల్ లో ఫస్ట్ నుండి టెన్త్ క్లాస్ వరకు అలాగే స్పోర్ట్స్ లో ముందు ఉండటమే కాకుండా సీబీఎస్సీ సిలబస్, ఐ ఐ టి జె ఇ నీట్ లో కూడా మా విద్యార్థుల ప్రతిభ చూపించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, హెచ్ఎం, టీచర్స్, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల లో మంచినీటి సమస్య పరిష్కరించాలని గిరిజనులు విజ్ఞప్తి


అనంతగిరి విజయభాను న్యూస్ : మండలంలో ఎగువ శోభ పంచాయతీ పరిధి మరద గూడ. కొత్తవలస. కమలాపురం. జామ్ గూడ. బీసు పురం, తదితర గ్రామాలలో వారం రోజులుగా తీవ్రమైన మంచినీటి ఎద్దడి ఏర్పడందని ఆయా గ్రామాల ప్రజలు అప్పన్న. భీమన్న. రాజు . అప్పలరాజు, తదితరులు సోమవారం నాడు స్థానిక విలేకరుల ను కలిసి తెలిపారు. పంచాయతీ శాఖ అధికారులు స్పందించి శాఖాపరమైన చర్యలు తీసుకొని గిరిజన గ్రామాలలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని గిరిజన పజలు కోరారు. నీటి సమస్య కారణంగా కలుషితమైన గె డ్డ నీటిని అన్ని అవసరాలకు ఉపయోగించడం వలన వ్యాధుల బారిన పడవలసివస్తుందని వారు విలేఖరులకు తెలిపారు.

# కొండపేట కు వెళ్లే రహదారిలో మందు బాబుల వీరంగం



భీమునిపట్నం విజయభాను న్యూస్ : తగరపువలస కూడలి లో కొండపేట కు వెళ్లే రహదారిలో ప్రభుత్వ మద్యం షాప్ వద్ద మందు బాబుల వీరంగం వల్ల ఆ ప్రాంతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బి. జె. పి. మండలం అధ్యక్షులు శీరపు. రామలక్ష్మి తెలిపారు. ఆమె సోమవారం విలేఖర్లతో మాట్లాడుతూ తగరపు వలస కొండపేటకు వెళ్లే రోడ్డు ను ఆనుకుని ఉన్న ఈ మద్యం షాప్ లో మద్యం కొనుగోలు చేయటానికి తప్పితే తాగటానికి అనుమతి లేదు. ఐనప్పటికి పక్కనే ఉన్న అన్న కాంటీన్ వెనుక భాగం ఖాళీస్థలంలో మరియు కొండపేటకు వెళ్లే రహదారి మధ్యలో బహిరంగ మద్యపానం చేయటం వలన అటు పోయే బాటసారులు చాలామంది ఇబ్బంది పడుతున్నారనీ ఆమె అన్నారు.అలాగే కొండపేట జెడ్పీ . హై స్కూల్ కి వెళ్లి వచ్చే విద్యార్థులు ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. బహిరంగ మద్యపాన సేవనం నిషేధం ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో పోలీసులు కానీ ఎక్సైజు అధికారులు కానీ పట్టించుకోవట్లేదు. ఈ విషయంలో అధికారులు మద్యం అమ్మకాలు మాత్రమే జరిగేటట్లు చూడాలని మద్య సేవనం గాని మద్యం బాటిళ్లతో మందుబాబులు ఈ ప్రాంతం లో తిరగటం కాని లేకుండా చూడాలని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శీరపు. రామలక్ష్మి డిమాండ్ చేసారు.

# మూలకుద్దు వైసీపీ మాజీ సర్పంచ్ టిడిపి లో చేరిక



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యలయంలో భీమిలి రూరల్ పార్టీ ఆధ్యక్షులు డి.ఎ.ఎన్.రాజు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గ టి డ పీ ఇంచార్జ్ కోరాడ రాజుబాబు సమక్షంలో మూలకుద్దు పంచాయతీ వైసీపీ మాజీ సర్పంచ్ కొయ్య బంగారు తల్లి గోపినాధ్ రెడ్డి, 10 వైసీపీ కుటుంబాలు టి డీ పి లో జాయిన్ అయ్యారు ఈకార్యక్రమంలో మూలకుద్దు వైసీపీ మాజీ సర్పంచ్ కొయ్య బంగారుతల్లి గోపినాధ్ రెడ్డి,వైసీపీ కార్యకర్తలు కొయ్య రామమోహన్ నగిరెడ్డిల రమణ,కొల్లి ఎర్రయ్య రెడ్డి,కొల్లి లక్షణరెడ్డి,కొయ్య సూరిబాబు, కొయ్య గోవింద,కొయ్య బిందేశ్వరి,కొయ్య రమణమ్మ,కొయ్య నరసమ్మ,చిల్ల అప్పలచిట్టి లు మాట్లాడు తూ జగన్ పరిపాలన నచ్చక తాము అందరం తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యాము అని రాబోయే ఎలక్షన్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం మనస్ఫూర్తిగా కష్టపడతాము అని చెప్పారు,భీమిలి మండలం మాజీ జడ్పీటీసీ సరగడ అప్పారావు మాట్లాడుతు రాబోయే భీమిలి నియోజకవర్గంలో చాలా కుటుంబాలు జాయిన్ అవ్వడానికి రేడిగా ఉన్నాయి అని ముందు ధైర్యంగా జాయిన్ అయినా మీరు వారందరికీ ఒక ఆదర్శంగా ఉంటారు అని చెప్పారు,భీమిలి మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు డి.ఎ.ఎన్. రాజు మాట్లాడుతు టి డీ పి ఒక క్రమశిక్షణకు మారు పేరు అని తెలిపారు, భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోరాడ రాజుబాబు మాట్లాడుతు మీకు ఎటువంటి కష్టం వచ్చిన నేను ఎదురు ఉంటాను అని ఎవరికి భయపడవలసిన అవసరం లేదని,ఇలాంటి కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు వస్తుంది అని చెప్పారు ఈకార్యక్రమంలో భీమిలి మండలం మాజీ ఎంపీపీ యరబాల కృష్ణవేణి అనిల్ ప్రసాద్, కోరాడ రమణ, పతివాడ రాంబాబు,భీమిలి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్,తొత్తిడి.సూర్యా మరుపిళ్ళ రాజేంద్రప్రసాద్, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ తుపాకుల సంతోష్ రాజా, జి.కె.యాదవ్, కొయ్య రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ సమస్యలు పరిష్కరించాలని వినతి



ములగాడ : (విజయభాను న్యూస్): జీవీఎంసీ 61 వ వార్డులోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్పందన కార్యక్రమం లో భాగంగా సోమవారం జీవీఎంసీ కమిషనర్ లక్ష్మి శ కు 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. మల్కాపురం జీవీఎంసీ హై స్కూల్ కు అదనపు తరగతి గదులు నిర్మాణం చెయ్యాలని, అంగన్వాడి స్కూలు నిర్మాణము, వెంకన్నపాలెం ప్రాంతంలో మంచినీటి కొరకు తగిన ఏర్పాట్లు, రోడ్లు డ్రైనేజీలు మెరుగుపరచాలని, ముఖ్యంగ పందుల సమస్య ను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశామని,సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ సుధ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దాడిసత్యనారాయణ, నరేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.


# సచివాలయం కి కంప్యూటర్ , ప్రింటర్ , స్టేషనరీ దివిస్ యాజమాన్యం అందజేత

భీమునిపట్నం, (విజయభాను న్యూస్):: సచివాలయాల ద్వారా ప్రజల వద్దకు అనేక రకాలైన పనులను తీసుకురావటానికి కావలసిన కంప్యూటర్ ప్రింటర్ స్టేషనరీ లను దివిస్ యాజమాన్యం అందించడం గొప్ప విషయమని పంచాయతీ కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. సుమారు 75 వేల రూపాయల విలువ చేసేకంప్యూటర్ ప్రింటర్ స్టేషనరీ మరియు వికలాంగులకు వీల్ చైర్ లను గ్రామ సచివాలయం లో దివీస్ వారు అందజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామవార్డు సభ్యులు. సచివాలయం సిబ్బంది దివిస్ అధికారులు కె. నరసింహారావు,ఎన్.బాలకృష్ణ , ఇ ఎస్ నాగరాజు , తదితరులు పాల్గొన్నారు

# జగదాంబ థియేటర్ లైసెన్స్ రద్దు చేయాలి

**: వారసులు కలెక్టర్ కు స్పందనలో విజ్ఞప్తి**

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జగదాంబ, శారద మరియు రమాదేవి మూవీ థియేటర్ ల నిజమైన వారసులు వుండగా మా ప్రమేయం లేకుండా లైసెన్స్ లో పేర్లను మార్చేసి అనధికారికంగా థియేటర్లను నడుపుతున్నారని వేగి వీరి నాయుడు ఆరోపించారు. ఈ మేరకు ఆయన స్పందన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మా తండ్రి వేగి గోవింద రాజులు జగదాంబ, శారద మరియు రమాదేవి మూవీ థియేటర్స్, విశాఖపట్నం యొక్క వాటాదారులలో ఒకరని . ఆ థియేటర్ ల ఆస్తికి చట్టపరమైన వారసుడి నేనే అని తెలియజేసారు. నా ప్రమేయం లేకుండానే థియేటర్ లైసెన్స్ లో పేర్లను మార్చిన విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను అన్నారు. థియేటర్ ప్రారంభంలో మా నాన్న, సోదరులు "వేగి వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్" సంస్థ పేరు మీద లైసెన్స్ పొంది పై థియేటర్లను నడిపేవారు. మా తండ్రిగారు స్వర్గస్తులైన తర్వాత మా నాన్నగారి సోదరుడు వేగి భద్రాచలం ఎలియాస్ రాంబాబు మాత్రమే ఉన్నారు. వారి మరణానంతరం సదరు థియేటర్ల ఆస్తులు సంబంధిత చట్టబద్ధమైన వారసులైన వేగి వెంకటేశ్వరరావు, సోదరుల పేర్లు మీద చాలా కాలం లైసెన్స్ కొనసాగింది.



కాగా మొదట జగదాంబ థియేటర్ నిర్మాణం జరిగాక నిర్మించిన శారద ,రమాదేవి దియేటర్లకు భద్రాచలం ఎలియాస్ రాంబాబు పేరు మీద నేరుగా లైసెన్సులు మంజూరు చేసివున్నారు. వీటికి ఎటువంటి డాక్యుమెంట్ ఆధారం లేదని తెలిపారు. కుటుంబ సభ్యులు, చట్టపరమైన వారసుల అనుమతి లేకుండా జగదాంబ థియేటర్ లైసెన్స్ వేగి జగదీష్ కుమార్ పేరు మీద బదిలీ చేయబడింది . అక్రమంగా పొందిన లైసెన్స్ అతని పేరు మీద మాత్రమే కొనసాగుతోంది. లైసెన్స్ ను వేగి జగదీష్ కుమార్ పేరు మీద చట్టవిరుద్ధంగా బదిలీ చేయబడిందని సమాచార హక్కు చట్టం ద్వారా నిర్ధారించుకున్నాము. చట్టపరమైన వారసుల అనుమతి లేకుండా, మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వేగి భద్రాచలం ఏ రాంబాబు మరియు వేగి జగదీష్ కుమార్‌ల పేర్లు మీద లైసెన్స్ మార్చబడినది. అధికారులకు తప్పుడు సమాచారంతో మోసగించి లైసెన్స్ లో పేర్లను మార్చి, వారి పేర్లు మీద తీసుకోవడం పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ప్రస్తుతం ఉన్న లైసెన్స్ రద్దు చేసి నిజమైన వారసుల పేరు మీద తిరిగి మంజూరు చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నామని వీరి నాయుడు రేకుల ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

# మద్యం దుకాణం ఏర్పాటు పై కొనసాగుతున్న నిరసన

**- 9వ రోజుకు చేరిన నిరసన**

**- ఫిర్యాదు పట్ల స్పందించని సర్కార్ ?**

**పై విసుగు చెందుతున్న కాలనీ సంఘాలు**



మాధవధార/మురళీనగర్(విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ 50వ వార్డ్ పరిధి మురళీనగర్ లో ఏర్పాటు చేసిన బార్ అండ్ రెస్టారెంట్ వద్ద గత తొమ్మిది రోజులుగా పెద్ద ఎత్తున రెసిడెంట్స్ సంఘాలు,వివిధ పార్టీలు నేతలు ధర్నాలు చేసిన,కాలనీ సంఘాలు ఫిర్యాదు చేసినా పట్టించుకోని సర్కార్? అని,ఫిర్యాదు పట్ల స్పందించని సర్కార్? పై కాలనీ సంఘాలు విసుగు చెందుతునాయని మురళీనగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు మండిపడ్డారు.బార్ వద్ద సోమవారం నాడు పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమం చెప్పట్టారు.ఈ కార్యక్రమంలో మురళీనగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు,50వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్,సిపిఎం నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెసిడెన్షియల్ ఏరియాల్లో సర్కార్ పర్మిషన్ ఇవ్వడమేంటని ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే ఇబ్బందులపై అధికారులకు పలుమార్లు కంప్లయింట్?చేసినా పట్టించు కోవలేదని పలు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, యువతులు బయటకు వెళ్లాలంటేనే భయ పడాల్సిన పరిస్థితులు ఉన్నాయంటున్నారు. కాలనీల్లో ఇండ్లు, అపార్ట్?మెంట్ల మధ్య, రద్దీ ప్రాంతాలు, స్కూళ్లు దగ్గరలో పర్మిషన్ ఇవ్వడంతో స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకతలు వ్యక్తమవుతున్నాయి.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సనపల ఏకాంతం వెంకటేశ్వరులు,రామచంద్ర రావు, ప్రమీల రాణి,వివిధ పార్టీ నాయకులు కృష్ణా రావు మాస్టర్, పొన్నాడ అప్పారావు మాస్టర్,కూన వెంకట్రావు,ఐద్వా ప్రతినిధి నంబాల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# 71,72 వార్డుల్లో క్రికెట్ కిట్ పంపిణీ



శ్రీనగర్ /గాజువాక రూరల్ (విజయభాను న్యూస్):

గ్రేటర్ విశాఖ 72వ వార్డు, 71వ వార్డు శ్రీనగర్ మరియు సుందరయ్య కాలనీలకు చెందిన యువకులకి 72వ వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ (వాసు) క్రికెట్ కిట్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ యువత ఎప్పుడు చదువులు ఉద్యోగాలు కాకుండా అప్పుడప్పుడు ఆటలు కూడా ఆడుతూ ఉంటే శరీరానికి మనసుకి ఉల్లాసం ఉంటాదని చెప్పారు. యువకులు అందరూ ఇప్పటి నుంచే క్రికెట్ ప్రాక్టీస్ చేసి వచ్చే సంవత్సరం జరగబోయే వైయస్సార్ కప్పులో గెలుపొందాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు ఆర్టీసీ రాజు, గణేష్ మరియు సతీష్ పాల్గొన్నారు.

# పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

**- మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి**

**- మహిళా సాధికారతకు సీఎం జగన్ పెద్ద పీట వేస్తున్నారు**

**- ఓ మగువా బ్రోచర్ను ఆవిష్కరించారు వైకాపా మహిళా నాయకురాలు పేడాడ**



విశాఖ సిటీ (విజయభాను న్యూస్): మహిళలు అన్నిరంగాల్లో ముందుకెళుతున్నారని వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి అన్నారు.సోమవారం కార్యేషు ఈవెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించి 'ఓ మగువ' బ్రోచర్ ను పేడాడ రమణికుమారి విడుదల చేశారు.ఈ సందర్భంగా రమణికుమారి మాట్లాడుతూ మగవారికి ధీటుగా మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో మహిళలకు అన్నిరంగాల్లో పెద్ద పీట వేస్తున్నారని, కొనియాడారు.మహిళా సాధికారతే లక్ష్యంగా జగన్మోహన్రెడ్డి చేస్తున్న కార్యక్రమాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయన్నారు. మహిళలకు గుర్తింపునిచ్చే ఓ మగువ కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను రమణికుమారి అభినందించారు.

# నాయి బ్రాహ్మణులకు విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలి

**- సానుకూలంగా స్పందించిన ఈపీడీసీఎల్ సీఎండీ కే సంతోష రావు**

**- నాయి బ్రాహ్మణుల అభ్యున్నతే వైకాపా లక్ష్యం**

**- నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయకర్త కెకె రాజు**



సీతమ్మధార (విజయభాను న్యూస్): బీసీ కులాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పేర్కొన్నారు. ఈ మేరకు విద్యుత్ బిల్లుల సమస్యపై నాయీబ్రాహ్మణుల కులవృత్తి హెయిర్ కటింగ్ షాప్ లు నిర్వహించే వారికి కీ సొంత షాపు లో ఉన్న లేదా అద్దీ షాపులలో ఉన్నా వారికి వారికి విద్యుత్ బిల్ 150యూనిట్లు వరకు ఉచితంగా రాష్ట్రమంతా ఇచ్చే విదంగా గతంలో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ ప్రకారం విశాఖ నగరంలో అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలని కె.కె రాజు దృష్టికి తీసుకొని వెళ్లారు. దీంతో స్పందించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు విశాఖ ఏపీ ఈపీడీసీఎల్ సి.ఎం.డి కె.సంతోషరావు ని నాయీబ్రాహ్మణ సంఘం వారితో కలిసి సోమవారం నేరుగా కలిశారు. నాయీబ్రాహ్మణుల కులవృత్తి పనులు చేసుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యుత్ సబ్సిడీ ని త్వరితగతిన అమలు చేయాలని కోరారు. ఇందుకు విశాఖ ఏపీ ఈపీడీసీఎల్ సి.ఎం.డి సంతోషరావు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమలు పరిచేవిదంగా అడర్స్ ఇవ్వడం జరిగింది.దీంతో హర్ష వ్యక్తం చేసిన నాయీబ్రాహ్మణుల సంఘ సభ్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో కెకె.రాజు ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత బీసీ కులాలంటే బేక్వర్డు కులాలు కాదు ఈ సమాజానికి బిసి కులాలు వెన్నుముక అని నిరూపించే విదంగా బీసీల సంక్షేమం కోసం బీసీల అభ్యున్నతి కోసం బీసీల్లో ఉన్న 136 కులాలని 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారందరికీ కూడా కార్పొరేషన్ చైర్మన్ తో పాటు బోర్డును నియమించి ఆయొక్క కులాలకి ప్రత్యేక నిధులు కేటాయించి ఆ కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన బీసీ లందని కూడా వృద్ధిలోకి తీసుకు వచ్చేవిదంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు లిశ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారులి ఆదేశాలు మేరకు అధికారులు ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. అంతే కాకుండా ముఖ్యంగా కుల వృత్తులు చేసుకునే బీసీ కులాలు వారు ఎవరైతే ఉన్నారో మత్యకారులు గాని,పద్మ శాలీలు గాని,శెట్టిబలిజ గీత కార్మికులు గాని,రజకులు గాని,నాయి బ్రాహ్మణులు గాని,చేతి వృత్తులు చేసుకునే వారందరూ కూడా వారు సంప్రదాయ వృత్తులను చేసుకునే వారు జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకునే విదంగా ఈరోజు ప్రభుత్వం అన్నివిధాల చర్యలు తీసుకోవడం జరిగింది బీసీ కార్పొరేషన్ల ద్వారా ఆయా కులాలు వారికి పెద్దఎత్తున లబ్ధిచేకూరే విదంగా కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. నాయి బ్రాహ్మణులకు సంబంధించి నాయీబ్రాహ్మణులు ఎవరైతే హెయిర్ కటింగ్ షాప్ లు నడుపుకునే వారున్నారో వారందరికీ సొంత ప్రమిశేష్ లో ఉన్న లేదా అద్దీ షాపులలో ఉన్నా సరే వారికి కరెంట్ బిల్ 150యూనిట్లు వరకు ఉచితంగా ఇచ్చే విదంగా ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని ఇది చాలా శుభపరిణామంమని ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి కి, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి కి,రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కి నాయీబ్రాహ్మణులు తరుపున వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున మీమందరం కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నూకరాజు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఆరిపాక పెంటారావు, జిల్లా అధ్యక్షుడు నరవ పైడిరాజు, సిటీ అధ్యక్షుడు సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు కె వెంకట్ రావు, జి సన్యాసిరావు, సిహెచ్ అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి బాబి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ అయ్యప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శి జొన్నాడ శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ త్రినాధ, వైస్ ప్రెసిడెంట్ సన్యాసిరావు, యూత్ అధ్యక్షులు కే గణపతి , ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పరవాడ టు అసకపల్లి రోడ్ కు మహర్దశ



పరవాడ (విజయభాను న్యూస్) : మేజర్ పంచాయతీ పరవాడ గ్రామంలో పరవాడ-అసకపల్లి రోడ్డు నిర్మాణానికి పరవాడ నుండి లంకలపాలెం బ్రిడ్జి వరకు ఆర్ అండ్ బి శాఖ నుండి మూడు కోట్లు రూపాయల తో రోడ్ నిర్వహణ పనులు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ రోడ్లు నిమిత్తం 31 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ఆనిధులతో తో పెందుర్తి నియోజకవర్గ పరిధిలో లో గల రోడ్ల ను తక్షణమే అభివృద్ధి పరుస్తున్నట్టు చెప్పారు. తేదీ 31-3-22 న సబ్బవరం మండలం పైడివాడ పంచాయతీ ఎరుకునాయుడు పాలెం వద్ద నిర్వహించబోయే బహిరగసభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరై నవరత్నాలు - పెదలందరికి ఇల్లు కార్యక్రమంలో పాల్గొంటారు. అని, పెందుర్తి నియోజకవర్గ పరిధి లో గల సుమారు 31 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ చేతుల మీదుగా ఇండ్ల పట్టాల పంపిణీ చెయ్యడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలియచేసారు,ముఖ్యమంత్రి బహిరంగ సభ ను అందరూ హాజరై విజయవంతం చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులు ను,ముఖ్య నాయకులు ను, కార్యకర్తలు ను కోరడం జరిగింది. నాడు -నేడు పనులు కింద రెండో ఫేజ్ లో నిధులు మంజూరు అయ్యాయి అని అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ MPP పైల వెంకట పద్మ లక్ష్మి,రాష్ట్ర సి. ఈ.సి సభ్యులు పైలా శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు , పరవాడ వైస్ ఎంపీపీ 2 బూస అప్పలరాజు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, msme డైరెక్టర్ నదియా, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, భారణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, ముత్యాలమ్మపాలెం ఎంపీటీసీ ఆర్జిల్లి దేవి రవి,కలపాక ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, తిక్కవాన్నిపాలెం మాజీ ఎంపీటీసీ తిక్కడ సత్యనారాయణ, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, పిఏసియస్ చైర్మన్ బురద రాజు , పెందుర్తి అగ్రిగోల్డ్ బాసట కమిటీ చైర్మన్ పైల హరీష్, ఇఒఅర్ డి పద్మజ,అర్ అండ్ బిఇ లు బాల రాజు, శ్రీనివాస్ , పరవాడ ఎమ్ ఇఒ సునీత, ప్రభుత్వ అధికారులు, పరవాడ వార్డు మెంబెర్లు పైల అప్పలనాయుడు, పైల వెంకటరావు, వర్రీ లక్ష్మి, గండి ఈశ్వరరావు, గెడ్డం రామారావు, సిరిపురపు రాజేష్,పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీను, వై.సి.పి ముఖ్య నాయకులు సురాడ తాతారావు, సిరిపురపు అయ్యబాబు , తదితరులు పాల్గొన్నారు.

# సయాటిక సమస్యకు హోమియో వైద్యం

సయాటిక శరీరంలో కెల్లా అతి పెద్ద నరం. ఎల్-4, ఎల్-5, ఎస్-1, ఎస్-2, ఎస్-3 వెన్ను పూసల నుంచి వెళ్లే నరాల మీద ఒత్తిడి పడిన కారణంగా కాలు వెనుక భాగంలో నొప్పి మొదలవుతుంది. దీనినే సయాటిక నొప్పి అంటాం. సాధారణంగా ఈ నొప్పి వీపు కింది భాగంలో మొదలై, పిరుదుల నుండి, ఆతరువాత తొడ కాలు వెనుక భాగం మడమల వరకు పాకుతూ ఉంటుంది. తిమ్మిర్లు రావడం, స్పర్శ తగ్గిపోవడం, మంటలు రావడం వంటి లక్షణాలతో పాటు నడిచే తీరులోనూ మార్పు వచ్చేస్తుంది.

ప్రపంచ వ్యాప్తంగా నేడు కొన్ని మిలియన్ల మంది సయాటిక బారిన పడుతున్నారు. వృద్ధులు మధ్యవయసు వారే కాదు యుక్తవయస్కుల్లోనూ కొందరు ఈ సమస్యకు గురవుతూ ఉంటారు. సయాటిక నొప్పి భరించలేనంత తీవ్రంగా ఉండడంతో పాటు ఒక దశలో అసలు కదల్లేని స్థితి కూడా ఏర్పడవచ్చు.

బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ అధ్యయనం ప్రకారం సయాటిక కారణంగా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 62 శాతం మంది ఏవో కొన్ని సందర్భాల్లో తమ విధులకు హాజరు కాలేకపోతున్నారని తేలింది. నిజానికి సకాలంలో గుర్తించి సరియైన చికిత్స తీసుకుంటే ఈ సమస్యనుంచి బయటపడటం చాలా సులువు. సయాటిక అనగానే శస్త్ర చికిత్స అంటారేమోనని చాలా మంది భయపడుతూ ఉంటారు.

కానీ, ఆ అవసరం లేకుండానే కేవలం హోమియో మందులతోనే ఈ సమస్య తగ్గిపోతుంది. మందులతో పాటే యోగా, ఫిజియో థెరపీ కూడా తీసుకుంటే సమస్యను సమూలంగా నివారించవచ్చు.

సయాటిక శరీరంలో కెల్లా అతి పెద్ద నరం. ఎల్-4, ఎల్-5, ఎస్-1, ఎస్-2, ఎస్-3 వెన్ను పూసల నుంచి వెళ్లే నరాల మీద ఒత్తిడి పడిన కారణంగా కాలు వెనుక భాగంలో నొప్పి మొదలవుతుంది. దీనినే సయాటిక నొప్పి అంటాం. సాధారణంగా ఈ నొప్పి వీపు కింది భాగంలో మొదలై, పిరుదుల నుంచి, ఆతరువాత తొడ కాలు వెనుక భాగం మడమల వరకు పాకుతూ ఉంటుంది. తిమ్మిర్లు రావడం, స్పర్శ తగ్గిపోవడం, మంటలు రావడం వంటి లక్షణాలతో పాటు నడిచే తీరులోనూ మార్పు వచ్చేస్తుంది.

ఎందుకిలా ? - నర్వ్ కంప్రెషన్: నరాల మూలాల ( నర్వ్ రూట్స్) మీద ఒత్తిడి పడటం.

- స్పైనల్ డిస్క్ హెర్నియేషన్ : ఎల్-4, ఎల్-5 నరాల మూలాలు ఒత్తిడికి గురై సరైన భంగిమలో వంగడం వీలు కాక పక్కకు జరగడం.
-స్పైనల్ స్టీనోసిస్: ఎముకల్లో ఏర్పడే స్పర్శ వల్ల వెన్నుముక ఒత్తిడికి లోనుకావడం.
- పైరిఫార్మిస్ సింద్రోమ్ : దెబ్బలు, గాయాలు తగిలిన కారణంగా పిరిఫార్మిస్ కండరం నర్వ్‌రూట్ ఒత్తిడికి గురికావడం
- సాక్రోఇలియక్ జాయింట్ డిస్క్ ఫంక్షన్ : శరీర శ్రమ, వ్యాయామం లేకపోవడంతో కీళ్లు సరిగా పనిచేయకపోవడం
- గర్భం : నిండు గర్భిణితో ఉన్నప్పుడు అంటే చివరి నెలలో శిశువు బరువు పెరిగి నర్వ్ రూట్స్ ఒత్తిడికి లోనవడం వంటి కారణాలతో సయాటిక నొప్పి వస్తూ ఉంటుంది.

పరీక్షలేమిటి ?

కొన్ని రకాల వ్యాయామాలు చేయించడం ద్వారా డాక్టర్ సయాటిక సమస్యను నిర్ధారిస్తారు.

ట ఎంఆర్ ఐ స్కాన్ ద్వారా డిస్క్ హెర్నియేషన్, డిస్క్ ప్రొలాప్స్ వంటి సమస్యల నిర్ధారణ అవుతుంది. ఏ నరం ఎక్కడ ఒత్తిడికి గురవుతోందో కూడా తె లిసిపోతుంది.

నొప్పి వచ్చిన ప్రతి సారీ చాలా మంది మెడికల్ షాప్ వెళ్లి ఏదో ఒక మాత్ర తెచ్చేసుకుని వేసుకుంటూ ఉంటారు. కాస్త ఉపశమనం అనిపించగానే అసలు చికిత్స విషయంలో నిర్లక్ష్యంగా ఉండిపోతారు. ఇలా ఎక్కువ కాలం మాత్రలతో గడిపేస్తే ఒక దశలో అసిడిటి, అల్సర్, వంటి జీర్ణాశయ సమస్యలు రావ చ్చు.


హోమియో వైద్యం

ముందు ఎక్స్‌రే, ఎంఆర్‌ఐల రిపోర్టుల ఆధారంగా సయాటికా నిర్ధారణ అయితే శస్త్ర చికిత్స లేకుండానే ఈ సమస్య మందులతో పూర్తిగా తగ్గిపోతుంది. రస్టాక్స్: కొందరికి కండరాలు వాచి నొప్పి రావడం, నొప్పితో పాటు తిమ్మిర్లు, నరం బిగుసుకుపోయి నొప్పి తొడలనుంచి కిందికి వ్యాపిస్తూ ఉంటుంది. కూర్చుని లేవగానే నొప్పి తీవ్రమవుతుంది. కొద్దిసేపు నడవగానే త గ్గిపోతుంది. ఇలాంటి వారికి రస్టాక్స్ మందు బాగా పనిచేస్తుంది. సర్వైకల్ స్పాండి లోసిస్, లుంబార్ స్పాండిలోసిస్ సమస్యలను కూడా ఈ మందు బాగా తగ్గిస్తుంది.

కోలోసింథ్ : కొందరిలో నరాలు లాగినట్లుయి నొప్పి మరీ తీవ్రంగా ఉంటుంది. నొప్పి పిరుదుల నుంచి మొదలుకుని మోకాలు, పాదం దాకా పాకుతుంది. నడచినా, ఆ భాగాన్ని ముట్టుకున్నా, చల్లటి వాతావరణంలో ఉన్నా నొప్పి ఎక్కువవుతుంది. వేడి కాపడం వల్ల కొంత ఉపశమనం కలుగుతుంది. కుడి కాలికి వచ్చే సయాటికకు ఈ మందు చక్కగా పనిచేస్తుంది.




# ఉద్యోగస్తులు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు - నివారణ !



ప్రస్తుత జీవన శైలి చాలా కష్టంగా మారుతున్నది. ఉరుకుల పరుగుల జీవితంతో చాలా మంది అనేక సమ స్యలను ఎదుర్కొంటు న్నారు. ముఖ్యంగా పనిచేసే ఉద్యోగస్తులు సరైన ఆహారం, విశ్రాంతి, నిద్ర, లేకపోవడం వల్ల అనే ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తోంది. ప్రస్తుత కార్పొరేట్ రంగంలో బిజీబిజీ జీవితాలు, టార్గెట్లు, డే అండ్ నైట్ షిఫ్టులు వల్ల వెన్నునొప్పి మొదలకొని, మానసిక, భౌతిక ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఒత్తిడి వరకూ అనేక రకాలైన జబ్బుల భారీన పడాల్సి వస్తోంది. మరియు ప్రస్తుత రోజుల్లో పనిచేసే ఉద్యోగస్తువులు ఇటువంటి ఆరోగ్యసమస్యలను లెక్క చేయకుండా..వారి అలవాట్లు, అభిరుచుల, ప్రాశ్చాత్య పోకడలతో అనారోగ్యాలకు స్వాగతం పలుకుతున్నారు. ఉదాహరణకు, చాలా మంది పనిచేసే ఉద్యోగస్తులు హెల్తీ డైట్ ను పాటించరు. దాంతో అనేక రకాల అనారోగ్య సమస్యలను అంటే ఉన్నట్లుండి బరువు పెరగడం, అనీమియా, హార్మోనుల అసమతుల్యత, దాంతో మహిళల్లో రుతుక్రమ సమస్యలు ఇంటివంటి మరికొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఉద్యోగస్తులకు మరో చెడు అలవాటు సరైనా వ్యాయమం లేకపోవడం వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలు(బాడీపెయిన్స్, రక్తప్రసరణ సరిగా జరగకపోవడం, అలసట, తలనొప్పి)కు దారితీస్తోంది. ఎక్కువ సమయం కంప్యూటరల్ల ముందు కూర్చొనే పనిచేయడం వల్ల ఆనారోగ్యలక్షణాలు మరిన్ని పెరుగుతాయి. ఎక్కువసమయం కూర్చొవడం వల్ల మెడనొప్పి, వెన్నునొప్పి, కళ్ళ మసకలు బారడం, బాన పొట్ట వంటి లక్షణాలు ఎదుర్కోక తప్పదు. ప్రస్తుత జనరేషన్ లో వందకి తొంబైశాతం కంప్యూటర్లు లేదా ల్యాప్ టాప్ లకు అడిక్ట్ అయిపోయుంటారు. క్రమం తప్పకుండా వీటి ముందు కూర్చోవడం వల్ల కంటి ఆరోగ్యం దెబ్బతింటుంది. దాంతో అనేక సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుంది. ఇక చాలా మందికి నైట్ షిఫ్టులు, లేదా లేట్ నైట్ వర్క్ వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. నిద్రలేమి వల్ల కూడా ఆరోగ్యం దెబ్బతి అనారోగ్యపాలు చేస్తుంది. మరి పనిచేసే వారికి సాధారణంగా ఎదురయ్యే అనారోగ్య సమస్యలు ఒక సారి పరిశీలించండి...

**మెడనొప్పి:** కంప్యూటర్ ముందు ఎక్కువ సమయం గడపడం వల్ల మెడ నొప్పి ఎక్కువగా బాధిస్తుంది. అందువల్ల మద్య మద్యలో చిన్న విరామాలు తీసుకోవడం వల్ల కండరాలకు కొంత సడలింపు జరిగి రక్తప్రసరణ జరుగుతుంది.

**కళ్ళు మండుట:** కంప్యూటర్ లేదా ల్యాప్ టాంప్ ముందు కూర్చొని ఎక్కువ సమయం స్క్రీన్ వైపు తదేకంగా చూడటం వల్ల కళ్ళు మంటకు దారితీసి, కళ్ళు ఎర్రగా మారుతాయి. కాబట్టి ప్రతి గంటకొకసారి ద్రుష్టిని పక్కకు మరల్చడం చాలా అవసరం. లేదా ఒక రెండు నిముషాలు బ్రేక్ తీసుకోండి. సీట్లోనే వెనకు కూర్చొని కళ్ళను రెండు నిముషాల పాటు మూసుకొని విశ్రాంతి కల్పించండి.

**అకలిలేకపోవడం:** ఉదయం సమయంలేదనో లేదా మీటింగ్స్ వల్లనో మీరు సరైన టైంలో ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆకలి తగ్గిపోతుంది. ఇది ఒక అలవాటుగా మారి, తర్వాత ఆరోగ్య సమస్యలు, అజీర్ణం తలెత్తుతుంది.

**అజీర్ణం:** ఒక్కసారిగా ఎక్కువ ఆహారాన్ని తీసుకొన్నప్పుడు తప్పనిసరిగా చిన్న నడక చాలా అవసరం. కొన్ని సందర్భాల్లో మీరు తీసుకొనే పెద్దమొత్తం ఆహారం మిమ్మల్ని మీ సీట్లో నుండి కదలివ్వదు. అలాగే కూర్చొంటే అజీర్ణంకు దారితీస్తుంది.

**బెల్లీ ఫ్యాట్:** ఆఫీస్సుల్లో జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల అదనపు బరువు పెరుగుతారు. ఆఫీసుల్లో చాలా మంది ఫ్రైడ్ స్నాక్స్ మరియు ఫాస్ట్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువుకు దారితీస్తుంది. మరి బెల్లీ ఫ్యాట్ తగ్గించాలంటే లోక్యాలరీ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవాలి.



**తలనొప్పి:** పని ఒత్తిడి వల్ల వచ్చే సాధారణ అనారోగ్య సమస్య తలనొప్పి. కొంతమందైతే ఏకంగా మైగ్రేన్ తలనొప్పితో బాధపడాల్సి వస్తుంది. ఇది ఒత్తిడి వల్ల ఎక్కువ అవుతుంది.

**ఒత్తిడి:** పనిచేసే వారిలో చాలా ఎక్కువగా సహజంగా కనిపించే ఆరోగ్య సమస్య స్ట్రెస్ (ఒత్తిడి). ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురౌతాయి.

ఒత్తిడి వల్ల ఫిజికల్ గాను, మెంటల్ గాను సమస్యలను ఎదుర్కొంటారు. కాబట్టి సాధ్య మైన ంత వరకూ ఒత్తిడి తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి.

**నిద్రలేమి:** లేట్ నైట్ వరకూ పనిచేయడం లేదా సరిగా విశ్రాంతి తీసుకోకపోవడం వల్ల నిద్రలేమి సమస్య ఎదురౌవుతుంది. పని ముఖ్యమే, కానీ శరీరానికి మరియు మైండ్ కు నిద్రకూడా అంతకంటే ముఖ్యం అని తెలుసుకోవాలి.

**బ్యాక్ పెయిన్:** వెన్నునొప్పి పనిచేసే ఉద్యోగస్తులు అధికంగా బాధించే ఆరోగ్య సమస్యలో ఒకటి. కాబట్టి మీరు కూర్చొనే, భంగిమ, కీబోర్డ్ పొజిషన్ సరిగా చూసుకోవాలి. **వ్యాయామం లేకపోవడం:** చాలా మంది పనిచేసే ఉద్యోగస్తులు ఉదయం లేవడానికి చాలా బద్దకిస్తారు. ఆ బద్దకాన్ని పక్కన పెట్టి రోజుకు అరగంట వ్యాయామం చేయడం చాలా అవసరం. ప్రతి రోజూ వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్యప్రయోజనాలను పొందవచ్చని మీకు తెలిసుండకపోవచ్చు. అంతే కాదు , వ్యాయామం వల్ల శరీరం మొత్త రక్తప్రసరణ వల్ల గుండె మరియు మైండ్ ఆరోగ్యంగా ఉంటుంది. మరియు ఒత్తిడి నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.

# యవ్వనం.. మార్గదర్శకత్వం

మనిషి జీవితంలోని వివిధ దశలలో యుక్త వయస్సు (టీనేజ్) ఎంతో కీలకమైనది. ఈ వయస్సులో ఎన్నో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకురకడానికి పరుగులు పెడుతుంటారు. ఈ వయస్సులోనే వారి శరీరంలో ఊహించని మార్పులు చోటుచేసుకోవడం గమనార్హం.

దీంతో వారికి బయటి ప్రపంచంతో పరిచయం పెట్టుకోవాలని కూడా తహతహలాడుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి తల్లిదండ్రుల తోడు అవసరం. కాని కొంతమంది వారికి వారే వేరొక తోడు కోసం వెతుకులాడుతుంటారు. ఈ వయస్సులో వారిని ముందుకు నడిపించడానికి ఒక మార్గదర్శకుడు లేక మార్గదర్శకురాలు కావలంటున్నారు మానసిక వైద్యనిపుణులు.

అది తల్లిదండ్రులు కావచ్చు లేదా స్నేహితులు కావచ్చు. వీరిలో ఎవరైనా కూడా వారికి తోడుగా వుండాలని కోరుకుంటుంటారు.

యుక్త వయస్సులోకి ప్రవేశించిన పిల్లల్లో శారీరకంగా, మానసికంగానే కాకుండా వారి ఆలోచనలలో కూడా చాలా మార్పు లు సంభవిస్తాయి. ఈ వయస్సులో వారికి బయటి ప్రపంచం ఆకర్షణీయంగా కనపడుతుంది. లోకం కొత్త కొత్తగా కనపడుతుంది.

దీంతో వారిలో హింస, కోపం, మద్యం తీసుకోవడం, వివిధ మత్తు పదార్థాలకు బానిస కావడం, అమ్మాయిలు...అబ్బాయిల పట్ల, అబ్బాయిలు...అమ్మాయిల పట్ల ఆకర్షితులవడం తదితర మార్పులు సంభవిస్తాయి. ఇలాంటి తరుణంలో వారికి మంచి మార్గదర్శకులు లభించకపోతే వారు చెడు మార్గాల వైపు ఆకర్షితులౌతారు. దీంతో వారి భవిష్యత్తు అంధకార కూపంలో మునిగి పోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

యుక్త వయస్సు (టీనేజ్) లో ఏర్పడే స్నేహాల వలన వారి జీవితం ఆధారపడి వుంటుంది. అది తమ జీవితాన్ని స్వర్ణమయం చేసుకోవచ్చు లేదా అంధకారమయంగాకూడా చేసుకోవచ్చు. ఈ వయస్సులో పిల్లలు తమ కోపిష్టి తల్లిదండ్రులను ఏమాత్రం సమర్థించరు. వారికి కావాల్సింది మంచి తోడు, మార్గదర్శకులని పరిశోధకులు తెలిపారు.

మరి మామాట కూడా కాస్త వినండి...

యుక్త వయస్సులోవున్న పిల్లలను తమ తల్లిదండ్రులు ఇంకా చిన్న పిల్లలుగానే చూస్తారు. ఆ తర్వాత వారు కాస్త సర్దుకుంటారని ఊరుకోకూడదు. అది తల్లిదండుల అపోహనని విశ్లేషకులు పేర్కొన్నారు. నేటి పిల్లలే రేపటి పెద్దలు. వారికున్న స్వాతంత్ర్యానికి భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

వారిని ఓ కంట కనిపెట్టడం మంచిది. అంతే కాని తీవ్రంగా మందలించడం, దూషించడం చేయకూడదు. వారితో సానుకూలంగా వ్యవహరించాలే తప్ప కఠినంగా ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవహరించకూడదని వారు పేర్కొన్నారు.

యుక్తవయస్సులోకొచ్చిన తర్వాత వారికి ప్రేమ, సెక్స్‌కోరికల పట్ల విపరీతమైన కోరికలు కలుగుతాయి. తమ శరీరంలో జరిగే మార్పులు పరిశర ప్రభావాలాను వారు నిత్యం గమనిస్తుంటారు. దీంతో అదేంటో తెలుసుకోవాలనే తపన విపరీతంగా వుంటుంది.



ఇలాంటి సమయంలో వారికి ఓ తోడు అవసరం. ఈ సందర్భంలో తల్లిదండ్రులు తమ పిల్లలతో ఓ స్నేహితునిగా మెలగడానికి ప్రయత్నం చాలి. దీంతో వారి మనసులోనున్న అలజడికి సమాధానంగా మీ స్నేహం వారికి తోడ్పాటవుతుంది. వారికి ఇంకేవైనా సమస్యలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించండి.

మీ ఆప్తుల సలహాలు తీసుకోవచ్చు

ఒక వేళ మీ పిల్లలు వారి ఆరోగ్యం, ప్రేమ, తదితర విషయాలకు సంబంధించి మీతో మాట్లాడడానికి సంకోచిస్తుంటే మీకు పూర్తిగా నమ్మకస్తులైన ఆప్తులతో మాట్లాడి వారి ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించండి. దీంతో మీ పిల్లలు తమ మనసులోనున్న బరువును తగ్గించిన వారవుతారు.

మీకు సహాయపడే ఆ ఆప్తుడు లేదా ఆప్తురాలు బయటివారే కానవసరం లేదు. మీ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు కావచ్చు. వీలైతే వైద్యులు, మానసిక సలహా నిపుణుల అవసరం కూడా తీసుకోవచ్చు. ఇలా చేస్తే వారి మానసిక పరిస్థితిని మీరు అర్థంచేసుకుని వారికి తోడుగా నిలబడగలరు. మీకున్న ప్రతి సమస్యను బాధలను సంయమనంతో పరిష్కరించుకోవచ్చు. మీరు మీ పిల్లల యొక్క ప్రశ్నలకు సరైన సమాధానాలను ఇవ్వకుండా వారితో కోపంగా వ్యవహరిస్తే మీరు వారి మనసును గెలవలేరు. అంటే మీ పట్ల వారికి ఏ మాత్రం ప్రేమాభిమానాలుండవు.

జీవితంలో ఎవరి తోడైనా కావచ్చు. ఆ తోడు జీవితాన్ని పూలపాన్పు చేయనూవచ్చు లేదా ముళ్ళపొదలుగానూ మార్చవచ్చు. మీ టీనేజ్ పిల్లలతో ఓ క్రమశిక్షణ కలిగిన తల్లిదండ్రులుగానే కాకుండా స్నేహితులుగా మెలగడానికి ప్రయత్నించండి.

# స్నేహం లాభాపేక్షను కోరదు

ఒకానొక రోజున ఓ లేడిపిల్లలకు అలా నది ఒడ్డుకు వెళ్లి షికారు చేయాలనిపించింది. అనుకున్నదే తడవుగా నదీ తీరానికి వెళ్లిన లేడిపిల్ల హాయిగా తిరగసాగింది. అలా పచార్లు చేస్తుండగా దానికి నీటిలో పెద్ద చేప ఒకటి కనిపించింది. నీళ్ళల్లో నుండి పైకి ఎగురుతూ, కిందికి పడుతూ ఉండే చేపను చూసిన లేడి పిల్లకు భలే ముచ్చటేసింది.

చేప ఫీట్లను చాలాసేపు అలాగే చూస్తుండిపోయిన లేడిపిల్లకు ఓ అద్భుతమైన ఆలోచన వచ్చింది. అదేంటంటే... నీటిలో ఇలా విన్యాసాలు చేసే చేపతో, నేలపైన చెంగు చెంగున గంతులేయగలిగే తాను స్నేహం చేస్తే ఎలా ఉంటుందని మనసులో అనుకుంది లేడిపిల్ల. అలా అనుకున్న లేడిపిల్ల చేపను పిలిచి తన మనసులోని మాటను బయటపెట్టింది. అమ్మో.. భూమిమీద తిరిగే ఈ జంతువుతో నాకేమైనా ప్రమాదం సంభవిస్తే అని ఆలోచించిన చేపపిల్ల, అయినా ఈ లేడిపిల్ల తననేమీ చేయదులే అని మనసులోనే అనుకోసాగింది చేప. కాసేపటి తరువాత లేడిపిల్ల అభ్యర్థనకు చేప తన అంగీకారాన్ని తెలిపింది.

స్నేహమేరా జీవితం...!

ఎలాంటి లాభాపేక్షా లేకుండా చేసేదే స్నేహం కాబట్టి, నువ్వేమీ బాధపడవద్దు, మనం ఎప్పటికీ స్నేహితులుగానే ఉందామని చెప్పి, చెంగు చెంగున ఎగురుకుంటూ అడవిలోకి వెళ్లిపోయింది అందాల లేడిపిల్ల.

ఇంకేముంది చేప, లేడిపిల్ల ఇద్దరూ మంచి స్నేహితుల యిపోయారు. ప్రతిరోజూ అవి రెండూ కలుసుకుని నీటిలో విశేషాలను, భూమిపైన విశేషాలను కథలు కథలుగా చెప్పుకుని సంతోషపడుతుండేవి. చేప తనకు తెలిసిన ఫీట్లను రోజుకొకటి చేసి చూపిస్తుంటే లేడిపిల్లకు చెప్పలేనంత సంతోషం కలిగేది. అలాగే లేడిపిల్ల గంతులేస్తూ ఎగరటం చూసి చేపకు కూడా చెప్పలేనంత ఆనందం కలిగేది. ఇలా గడు స్తుండగా ఒకరోజు నది ఒడ్డున కూర్చొని నీటిలోని చేపతో కబుర్లు చెబుతున్న లేడిపిల్లపైకి తోడేలు ఒకటి దాడి చేసింది. అయితే వెంటనే తేరుకున్న లేడిపిల్ల తన శక్తికొద్దీ దాంతో పోరాడింది.

అయితే నదీ తీరంలో ఇసుక ఎక్కువగా ఉండటంతో అది అంతగా నిలదొక్కుకోలేక పోయింది. వెంటనే తనకు ఏదైనా సాయం చేయమని చేపని అడిగింది. అయ్యో...! మిత్రమా.. నేను నీటిలో ఏమైనా సరే చేయగలనుగానీ, నేలమీదకు వస్తే నేను ఏమీ చేయలేను సరికదా, కాసేపట్లోనే చచ్చిపోతానని చెప్పింది చేప. అవును కదా అనుకున్న లేడిపిల్ల ఏలాగోలా తోడేలును నిలవరించింది. ఎంతసేపటికీ దారిలోకి రాని లేడిపిల్లను వదిలేసి తోడేలు ఎంచక్కా పారిపోయింది. అప్పుడు మిత్రమా... నువ్వు ఆపదలో ఉన్నప్పుడు నేను ఆదుకోలేక పోయాను. ఇక మన స్నేహానికి అర్థమేముంటుంది చెప్పు.

అందుకే నేను నీకు మిత్రుడిగా ఉండేందుకు తగనని చెప్పి బాధపడింది చేప. ఇది విన్న లేడిపిల్ల, నువ్వు నేలపైన పోరాడగలిగితే నా దారిన నన్ను వదిలేసేదానివి కాదు కదా, ఒకవేళ నీటిలో ఏదయినా ఆపద జరిగితే, నేను కూడా నీకు సాయం చేయలేను కదా...! అంటూ ఓదార్చింది. ఇంకా... నువ్వు నీటిలో అయితే ఎలాగోలా నన్ను కాపాడేదానివి, నేను కూడా నేలపైనే కదా ఏమైనా చేయగలను. కాబట్టి నువ్వేమీ బాధపడాల్సింది లేదు మిత్రమా అని చేపతో అంది లేడిపిల్ల. ఎలాంటి లాభాపేక్షా లేకుండా చేసేదే స్నేహం కాబట్టి, నువ్వేమీ బాధపడవద్దు, మనం ఎప్పటికీ స్నేహితులుగానే ఉందామని చెప్పి, చెంగు చెంగున ఎగురుకుంటూ అడవిలోకి వెళ్లిపోయింది అందాల లేడిపిల్ల.

# సి.ఎం.ఆర్.షాపింగ్ మాల్ కొత్తగూడెంలో ఘనంగా ప్రారంభం



కొత్తగూడెం (విజయభాను న్యూస్) :
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో అతిపెద్ద వస్త్ర & స్వర్ణాభరణాల వ్యాపార సంస్థ సి.ఎం.ఆర్. షాపింగ్ మాలను విద్యానగర్, కొత్తగూడెంలో సోమవారం ఉ: 10:00 గం.లకు షాపింగ్ మాల్ ను ఘనంగా ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీతారలు ప్రగ్యా జైస్వాల్, రీతు వర్మలు షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఆర్. యాజమాన్యం మావూరి వెంకటరమణ - మేనేజింగ్ డైరెక్టర్, మావూరి వెంకట పద్మావతి - డైరెక్టర్, మావూరి మోహన్ బాలాజీ - డైరెక్టర్, మావూరి హారిక - డైరెక్టర్ పాల్గొనటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మావూరి వెంకటరమణ మాట్లాడుతూ 40 వసంతాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమపై ఎంతో నమ్మకం ఉంచి మా ఈ సి.ఎం.ఆర్. గ్రూపును ఆదరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. తమ 18వ షాపింగ్ మాల్ ను కొత్తగూడెంలో ఏర్పాటు చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు.

సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ లో "లక్షలలో డిజైన్లు, వేలల్లో వెరైటీలు" అందరికీ అందుబాటు ధరలకే అందించటమే తన లక్ష్యమని చెప్పటం జరిగింది.

ఈ కార్యక్రమా నికి మన కొత్తగూడెం ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.





మాతాశిశు సంక్షేమ శాఖ ఉత్తరాంధ్ర (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం) రీజనల్ చైర్‌పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన మాధవివర్మ కి వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరిగింది.మాతాశిశు సంక్షేమ శాఖ విశాఖపట్నం కార్యాలయంలో సోమవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరివెంకట కుమారి,విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు,మహిళా కమిషన్ సభ్యురాలు గెడ్డం ఉమ,మాజీ ఏంఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు,ఆర్జేడీ జి.చిన్మయి దేవి,14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు,పీలా ఉమారాణి,మాజీ కార్పొరేటర్ జి.వి రమణి, రాష్ట్ర డైరెక్టర్ మొల్లి చిన్నా, కె.సుశీల ఇతర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ తో ఎంఎల్‌సీ వంశీ కృష్ణ యాదవ్ భేటీ



అమరావతి (విజయభాను న్యూస్): శాసమండలి సమావేశాల్లో బాగంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ని ఎమ్మెల్సీ, వైసీపీ నగర అద్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధ్భంగా పలు అంశాలపై సహచర సభ్యులతో చర్చించారు.

# స్కేటింగ్ క్రీడాకారిణి రోక్యయ పర్దిన్ షేక్ కు కలెక్టరు అభినందనలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సోమవారం జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున తనను కలసిన నగరానికి చెందిన స్కేటింగ్ క్రీడాకారిణిని రోక్యయ పర్దిన్ షేక్ ను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున ఆమెకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. జాయింట్ కలెక్టర్లు యంమ్. వేణుగోపాల రెడ్డి, పి.అరుణ్ బాబు ఆమెను అభినందించారు. రోక్యయ పర్దిన్ షేక్, D/o షేక్ జవహర్లాల్ ఆంధ్ర యునివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ లో ఫైనల్ ఇయార్ చదువు తున్నారు. ఆమె గత సంవత్సరం జమ్ముకాశ్మీర్ లో జరిగిన ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ లో సిల్వర్ మెడల్ సాధించారు. గతంలో సౌత్ కొరియా, చైనా లో జరిగిన ఆసియన్ రోలర్ స్కేటింగ్ లలో వెండి, కాంస్య పతకాలను, చైనా,సౌత్ అమెరికా లో జరిగిన రెండు సార్లు రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీలలో ప్రపంచ నెం. 5 వ స్థానం పొందారు.

# 25 మంది గీతం కెమిస్ట్రీ విద్యార్థులకు ఉద్యోగాలు



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్ ) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రసాయినిక శాస్త్ర విభాగంకి చెందిన 25 మంది విద్యార్థులు సోమవారం జరిగిన ప్రాంగణ నియామకాలలో ప్రముఖ ఔషధ పరిశ్రమ ఎమ్.ఎస్.ఎన్ లేబరేటరీస్‌లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు విభాగం అధిపతి డార్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. వీరితో పాటు మరో విద్యార్థి జి.వి.కె. బయోసైన్సెస్‌కు ఎంపికయ్యారని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులందరు ఎమ్మెస్సీ ఆర్గానిక్ మరియు అనలిటికల్ కెమిస్ట్రీ ఆఖరి సంవత్సరం విద్యార్థులని, వీరితో విభాగంలో ఉన్న అందరు విద్యార్థులకు ఉద్యోగాలు లభించినట్లయిందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు అభినందించారు.

# ప్రతిభే కొలమానం కావాలి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




ఆంధ్ర విశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్ ) : విద్యార్థులకు ప్రతిభే కొలమానం కావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం నుంచి జూనిరయర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జెఆర్ఎఫ్)కు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షల్లో ఏయూ విద్యార్థులు ప్రతిభ చూపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వర్తమాన సమాజానికి ఉపయుక్తంగా, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను చూపే దిశగా పరిశోధనలు జరపాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, డిసిఎంఎస్ విభాగాధివపతి ఆచార్య పి.విశ్వనాథం, బిఓఎస్ చైర్మన్ ఆచార్య జాలాది రవి తదితరులు పాల్గొన్నారు.

# స్పందనలో వచ్చిన ధరఖాస్తులను వెంకటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్పందన కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులను అధికారులు స్వయముగా పరిశిలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం కలక్టరు కలక్టరేటు సమావేశ మందిరంలో జిల్లా అధికారుల తో ఆయనసమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగా కలక్టరు మాట్లాడుతూ వివిధ శాఖల లో ఎస్.ఎల్ ఎ కాల పరిమితి దాటి ధరఖాస్తులు పెండింగు ఉండటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు సత్వరమే వాటిని పరిష్కరించి సంబంధిత వ్యక్తులకు సమాచారం అందజేయాలని ఆదేశించారు. అదే విధము గా గ్రామ వార్డు సచివాలయాల లో కూడా ప్రజల నుండి వచ్చిన పలు విజ్ఞప్తులు, అభ్యర్థనలు పెండెన్సీ ఉండటం పై సంబంధిత అధికారులను ప్రశ్నించారు.వివిధ శాఖలకు గ్రామ, వార్డు స్థాయిలో సిబ్బందిని ప్రభుత్వం ఏర్పాటు గావించిందని అయితే వారు ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించక పోవడం సరి కాదన్నారు. సంక్షేమ శాఖల అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖలో మిస్సింగ్ కేసులు, డాక్యుమెంట్లు పోయిన కేసులు, రెవెన్యూ లో జనన , మరణాల ను ఆలస్యంగా రిజిస్ట్రేషన్ గావించడం, వివిధ సర్టిఫికేట్లు జారీ తదితర సేవలు ఆలశ్యం కావడంపై ప్రశ్నించారు. గ్రామ సచివాలయాలలో ఇంకను సంక్షేమ సహాయకులు కొందరు బయో మెట్రిక్ అటెండెన్స్ వేయక పోవడం పై అధికారులను ప్రశ్నించారు. వీరంతా తప్పని సరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ వేయాలని లేని చో జీతాలు రావని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు దీనికి బాధ్యత వహించాలని తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి గ్రామ సచివాలయాల సంక్షేమ సిబ్బంది లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి వారికి అందినది లేనిది వివరాలు సేకరించడం లో వెనుక బడి ఉండటంపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. సంక్షేమ సిబ్బంది సేవలు విని యోగించుకోవడం లో అలసత్వం వలదన్నారు. కొత్త జిల్లాల లో వివిధ శాఖల కార్యాలయాలు, సదుపాయాలు, ఇన్ ప్రాస్ట్రక్చర్ ఏర్పాటు పై అధికారులు చర్యలను వేగవంతంగా వించాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే జిల్లా రెవెన్యూ అధికారి ని సంప్రతించాలన్నారు. అదే విధంగా జిల్లాకలెక్టర్ , జాయింట్ కలెక్టర్, ఎస్.పి. ల కార్యాలయాల లో ఏర్పాట్లను పూర్తి స్థాయిలో సిద్ధం గావించాలని SE , ఆర్ అండ్ బి ని ఆదేశించారు. తదుపరి జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి విజ్ఞప్తులను స్వేకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమంలో 315 దరకాస్తులు స్వీకరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ లు వేణు గోపాల్ రెడ్డి, అరుణ్ బాబు, కల్పనా కుమారి, డిఆర్ఓ శ్రీనివాసమూర్తి, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా విమాన కలశస్థాపన



సాగర్ నగర్ (విజయభాను న్యూస్) : విశాఖపట్నంలో టిటిడి నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా విమాన కలశస్థాపన నిర్వహించారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు హోమం, జలాధివాసం, యాగశాల కార్యక్రమాలు, రత్నన్యాసం, విమాన కలశస్థాపన, బింబస్థాపన నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 నుండి హోమం, యాగశాల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అంతకుముందు సివిఎస్ ఓ గోపీనాథ్ జెట్టి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని రాళ్ళు రప్పలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఆలయం పరిసరాల్లో ఉన్న వాహనాలను బయటకు పంపాలని విజిలెన్స్ సిబ్బందిని ఆదేశించారు. ఆలయం కింది భాగంలో ఉన్న పలు గదులను పరిశీలించారు. అందులోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆలయ పరిసరాల్లో భద్రతా సిబ్బంది పనితీరును, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, శ్రీవారి సేవకుల సేవలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఇ సత్యనారాయణ, డెప్యూటీ ఈవో రమణ ప్రసాద్, విజివో మనోహర్, ఇఇ సుధాకర్, డిఈ ఎలక్ట్రికల్ చంద్రశేఖర్, ఏవీఎస్ఓలు గిరిధర్, నారాయణ పాల్గొన్నారు.



*శ్రీవారి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం 6 గంటల నుండి లలిత మంజూరీ ఎన్ రత్నావలి పర్యవేక్షణలో విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. ఉమా బద్రి , మాధవి తదితరులు పాల్గొన్నారు.*

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com